


# విజయభాను

విశాఖపట్నం, మంగళవారం 30-05-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 213 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## జూన్ 7న ఏపీ కేబినెట్ భేటీ..

### కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపే అవకాశం



అమరావతి, (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం జూన్ 7వ తేదీన జరగనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. జూన్ 7వ తేదీ ఉదయం 11 గంటలకు సచివాలయంలోని బ్లాక్-1 లో ఈ భేటీ జరగనుంది. సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ముఖ్యంగా ఇళ్ల పట్టాల పంపిణీ, ఇళ్ల నిర్మాణంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఆదివారం వరకు సీఎం జగన్ ఢిల్లీలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా.. పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. ఆదివారం రాత్రి కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ అయ్యారు. తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు పరిష్కరించాలని కోరారు. అమిత్ షాతో సుమారు 40 నిమిషాలు భేటీ అయిన జగన్.. ఇప్పటికీ పరిష్కారం కాని పలు అంశాలపై చర్చించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు వీలైనంత త్వరగా కేంద్ర కేబినెట్

తరువాయి 2లో..

ఆర్‌బీఐ ఆదేశాలను సవాల్ చేస్తూ

## పిటిషన్..

### కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు



ఢిల్లీ : ఎలాంటి గుర్తింపు రుజువు లేకుండా రూ.2000 నోట్లను మార్చుకోవచ్చన్న రిజర్వ్ బ్యాంక్ ఆదేశాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. రిక్విజిషన్ స్లిప్, ఐడీ లేకుండా రూ.2వేల నోట్లను మార్చుకునేందుకు వీలు కల్పిస్తూ ఆర్‌బీఐ, ఎస్‌బీఐ జారీ చేసిన నోటిఫికేషన్లను సవాల్ చేస్తూ బీజేపీ నేత, న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ్ ఢిల్లీ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ సతీశ్‌కుమార్ శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్ ధర్మాసనం పిటిషన్‌ను తిరస్కరించింది.

అయితే, వేర్పాటువాదులు, ఉగ్రవాదులు, మావోయిస్టులు, డ్రగ్ స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, అవినీతిపరుల వద్ద నోట్ల నిల్వలు ఉన్నాయని అశ్విని ఉపాధ్యాయ్ వాదించారు. నోటిఫికేషన్లు ఏకపక్షంగా, సహేతుకంగా లేవని, రాజ్యాంగంలోని 14వ అధికరణను ఉల్లంఘిస్తున్నాయని పిటిషన్‌లో

తరువాయి 2లో..



## నింగిలోకి దూసుకెళ్లిన జీఎస్ఎల్వీ -ఎఫ్ 12

### ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట, (విజయభాను న్యూస్) : సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి మరో రాకెట్ ప్రయోగం జరిగింది. ఉదయం 10.42 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్12 వాహకనౌక ఎన్‌వీఎస్-01 ఉపగ్రహాన్ని నింగిలోకి తీసుకెళ్లింది. ఉపగ్రహాన్ని శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అనంతరం ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ప్రయోగానికి ముందుగా నిర్వహించే కౌంట్‌డౌన్ ప్రక్రియ ఆదివారం ఉదయం 7.12 గంటలకు ప్రారంభమైంది. ఇది నిరంతరాయంగా 27.30 గంటలపాటు కొనసాగిన తర్వాత షార్‌లోని రెండో ప్రయోగ వేదిక నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. జీఎస్ఎల్వీ-ఎఫ్12 పొడవు 51.7 మీటర్లు. బరువు 420 టన్నులు. భారతదేశానికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. 2,232 కిలోల బరువున్న దీని జీవితకాలం 12 ఏళ్లు. ఈ ఉపగ్రహం భారత్ ప్రధాన భూభాగం చుట్టూ సుమారు 1500 కి.మీ పరిధిలో రియల్ టైమ్ పొజిషనింగ్ సేవలను అందిస్తుంది. భారతదేశానికి చెందిన రెండో తరం నావిక్ ఉపగ్రహాల్లో ఎన్‌వీఎస్-01 మొదటిది. ఈ ఉపగ్రహానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ఉపగ్రహంలో రుబిడియం అణుగడియారం ఉంది. ఈ టెక్నాలజీని భారత్ సొంతంగా అభివృద్ధి చేసింది. అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్‌లో దీనిని నిర్మించారు. ఇటువంటి టెక్నాలజీ అతితక్కువ దేశాల వద్ద మాత్రమే ఉంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న పలు ఉపగ్రహాలు అటామిక్ క్లాక్ పనిచేయడం మానేయగానే డేటా పంపడం ఆపేస్తాయి. కచ్చితమైన ట్రాకింగ్‌ను కూడా అందించలేవు. 2018లో కూడా ఇలా పనిచేయని ఉపగ్రహాన్ని మరో శాటిలైట్ పంపి భర్తీ చేశారు. ప్రస్తుతం నాలుగు ఐఆర్ఎన్ఎస్ ఉపగ్రహాలు మాత్రమే లొకేషన్ సర్వీసులను అందిస్తున్నాయి.

రెండో తరం నావిక్ ఉపగ్రహాలు ఎల్1 సిగ్నల్స్‌ను పంపగలవు. దీంతో ఉపగ్రహ ఆధారిత నేవిగేషన్ వ్యవస్థలు మరింత మెరుగ్గా పనిచేసేందుకు సహకరిస్తాయి. ఈ సిగ్నల్స్‌ను అమెరికా అభివృద్ధి చేసిన జీపీఎస్‌లో వినియోగిస్తున్నారు. ఫలితంగా దేశీయంగా అభివృద్ధి చేసిన ప్రాంతీయ నేవిగేషన్ వ్యవస్థలను తక్కువ విద్యుత్తు, సిగ్నల్ ఫ్రీక్వెన్సీ ఉన్న చిప్స్ అమర్చే పరికరాల్లో, పర్సనల్ ట్రాకర్లలో మరింత మెరుగ్గా వినియోగించుకొనే అవకాశం లభించనుంది. రెండో తరం నావిక్ ఉపగ్రహాలు 12 ఏళ్ల పాటు సుదీర్ఘ కాలం సేవలు అందించనున్నాయి. ప్రస్తుతం ఉన్న నావిక్ ఉపగ్రహాలు 10 ఏళ్లపాటు మాత్రమే సేవలు అందించగలవు.

## శాంతి భద్రతలు గవర్నర్‌దే బాధ్యత : కేజ్రీవాల్



న్యూఢిల్లీ : వాయువ్య ఢిల్లీలోని షహబాద్ డైయిరీ ప్రాంతంలో ఓ మైనర్ బాలికను యువకుడు అత్యంత దారణంగా కత్తితో దాడి చేసి చంపిన సంగతి తెలిసిందే. ఈ హత్యపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీలో శాంతి భద్రతల బాధ్యత పూర్తిగా గవర్నర్‌దేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఢిల్లీలో మైనర్ బాలిక దారుణంగా హత్య చేయబడింది. ఇది చాలా విచారకరం. బాలికను హత్య చేసిన నేరస్తులు ఏమాత్రం భయం లేకుండా ఉన్నారు. పోలీసులంటే వారికి భయం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ సార్.. ఢిల్లీలోని శాంతి భద్రతలు మీ బాధ్యత. దీనిపై దయచేసి ఏదో ఒకటి చేయండి' అని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు విజ్ఞప్తి చేశారు. అలాగే బాలిక హత్యపైకఠిన చర్యలు తీసుకోవాలని కేజ్రీవాల్ గవర్నర్‌ని కోరారు. కాగా, ఆప్ నేత అతిషి లెఫ్టనెంట్ గవర్నర్ వికె సక్సెనాపై

తరువాయి 2లో..

## డీకే శివకుమార్‌తో వైఎస్ షర్మిల భేటీ



బెంగళూరు, (విజయభాను న్యూస్) : వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిశారు. సోమవారం ఉదయం బెంగళూరు వెళ్లిన ఆమె.. ఆయన నివాసంలోనే మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు తెలుస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో ఘన విజయం దిశగా కాంగ్రెస్ పార్టీని నడిపించినందుకుగానూ శివకుమార్‌ను పుష్ప గుచ్ఛం ఇచ్చి వైఎస్ షర్మిల అభినందించినట్లు సమాచారం. అయితే ఈ భేటీ సారాంశంపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. వైఎస్సార్‌టీపీని కాంగ్రెస్‌ను విలీనం చేయాలంటూ సోనియా గాంధీ నుంచి షర్మిలకు ప్రతిపాదన వచ్చిందన్న ఊహాగానాలు ఆ మధ్య వినిపించాయి. అయితే వాటిని ఆమె కొట్టిపారేశారు. కర్ణాటకలో తిరుగులేని విజయాన్ని అందించనప్పటికీ డిప్యూటీ సీఎం పోస్టుతో పాటు పీసీసీ చీఫ్ పదవిలో కొనసాగడంతోనే సరిపెట్టుకున్నారాయన. ఇక తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సంఘటితం కావాలంటూ ప్రతిపక్షాలకు షర్మిల పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె డీకే శివకుమార్‌తో భేటీ కావడం ఆసక్తికర చర్చకు దారి తీసింది.

## మైసూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం : పది మంది మృతి

బెంగళూరు : మైసూర్ సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా పది మంది మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. మైసూర్ సమీపంలోని త్నర్సింగ్‌పురాలో ఇన్నోవా కారు, బస్సు ఢకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు చిన్నారులతో సహా పదిమంది మృతి చెందారు. కారులో ఉన్న ఓ వ్యక్తి బయపటడి చికిత్సపొందుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు అయింది. కారులో మృతదేహాలను పోలీసులు బయటకు ప్రయత్నం చేస్తున్నారు.




## పోలీస్ స్పందనకు 43 ఫిర్యాదులు

### స్పందన ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి - అధికారులను ఆదేశించిన సిపి త్రివిక్రమ వర్మ



విశాఖపట్నం సిటీ ( విజయ భాను న్యూస్) : నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ పాల్గొని నేరుగా ఫిర్యాదు స్వీకరించారు.

ఈ స్పందన కార్యక్రమానికి 43 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేశారు. ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా సిపి త్రివిక్రమ

తరువాయి 2లో..

# ప్రజారోగ్య విభాగానికి పారిశుధ్య కార్మికులే కీలకం

## ఉత్తమ కార్మికులను సత్కరించిన మేయర్, కమిషనర్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** నగర పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులే కీలకమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మేయర్ ఛాంబర్ లో పారిశుధ్యం నిర్వహణలో ఉత్తమ పనితనం కనపరిచిన కార్యక్రమములను నగర మేయర్, కమిషనర్ సత్కరించారు.

ఈ సందర్భంగా వారు ఇరువురూ మాట్లాడుతూ, నగర పరిధిలో ప్రతీ జోన్ లో పారిశుధ్య నిర్వహణలో పనితనం కనపరిచిన పారిశుధ్య కార్మికులను జోన్ కు ఒక్కరు చొప్పున గుర్తించామని వారిలో మొదటి జోన్ 1వ వార్డుకు జె సురేష్, రెండవ జోన్ 12వ వార్డులో పి దేవుడమ్మ, మూడవ జోన్ 20వ వార్డులో కె నాగలక్ష్మి, నాల్గవ జోన్ 31వ వార్డులో ఎస్. సూరిబాబు, ఐదవ జోన్, 44 వార్డులో సిహెచ్ అప్పాయమ్మ, ఆరవ జోన్ 79వ వార్డులో ఎస్ పెద్దినాయుడు, ఎడవ జోన్ 80 వ వార్డులో కె అప్పలనరసమ్మ, ఎనిమిదవ జోన్ 94వ వార్డులో పి తాతారావు, అలాగే వీరితో పాటు 13వ వార్డుకు చెందిన వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు పి నాగేశ్వరరావు, 89వ వార్డుకు చెందిన L. శ్రీనివాస్ లకు శానిటరీ ఇన్స్పెక్టర్ బి శ్రీకాంత్ లను సత్కరించామన్నారు. ప్రతి నెల ఆఖరి సోమవారం ప్రజారోగ్య విభాగంలో ఉత్తమమైన సేవలు అందించిన సిబ్బందిని అభినందించడం జరిగిందన్నారు. నగర పరిశుభ్రత దృష్ట్యా పటిష్టమైన ప్రణాళికలతో నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి సన్యాసి రావు, సిఎంఓహెచ్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందనకు 8 వినతులు

మధురవాడ (విజయభాను న్యూస్) : జీవీఎంసీ జోన్ 2 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 8 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగాని 8 వినతులు అందాయని జోనల్ కమీషనర్ కె. కనక మహాలక్ష్మి తెలిపారు. అర్జీలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అన్ని వినతులు పట్టణ ప్రణాళిక విభాగానికే రావడం కొసమెరుపు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు సంబంధించిన అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# టీడీపీ సంక్షేమాల జల్లు పై ప్రజలు హర్షం

**6వ టిడిపి అధ్యక్షుడు, విశాఖ పార్లమెంటరీ అధికారి ప్రతినిధి దాసరి శ్రీనివాస్**



మధురవాడ (విజయభాను న్యూస్) : బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కొరకు టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ ఫలాలు పై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని 6వ టిడిపి అధ్యక్షుడు, విశాఖ పార్లమెంటరీ అధికారి ప్రతినిధి దాసరి శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు. మహానాడు వేదికగా టిడిపి అధినేత ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టోలో పేదలకు పెద్దపీట వేశారని పూర్ టు రిచ్ అనే కాన్సెప్ట్ కు ప్రజలనుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారం చేపట్టగానే అన్ని సంక్షేమాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేలా కార్యచరణ రూపొందిస్తున్నారని, జగన్ ప్రభుత్వం లాగా పేద ప్రజలను మోసం చేయమని తెలిపారు. మేనిఫెస్టో రిలీజ్ చేయగానే అధికార పార్టీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా మేనిఫెస్టోని రూపొందిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు మనసులు గెలిచి టిడిపి విజయఢంకా మోగించి అధికారం చేపట్టే రోజు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా సంక్షేమాలు ప్రకటించిన చంద్రబాబు నాయుడుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా సాయినాధుని వార్షికోత్సవం



మధురవాడ (విజయభాను న్యూస్) : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎం పాలెం చివరి బస్టాప్ లో ఉన్న శ్రీ షిరిడి సాయి పద్మసాయి ఆలయ 26 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వేద మంత్రాలతో భక్తులచే ఆలయం లో 1116 కలశాలతో మాహా జలాభిషేకం, అలాగే 108 కలశాలతో క్షీరాభిషేకం, మండపారాధన హెూమం లాంటి ప్రత్యేక పూజలను నిర్వహించామని, అదే విధంగా మంగళవారం, బుధవారాల్లో స్థూపమునకు ప్రేత్యేక పూజలు నిర్వహించనున్నామని, అలాగే గురువారం ధుని 20 వ వార్షికోత్సవ పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ తెలిపారు.

## బిఆర్టిఎస్ రోడ్‌లో

# వ్యర్థాలు లేకుండా చూడండి

**– హనుమంతవాక నుండి సింహాచలం వరకు క్షేత్రస్థాయి పర్యటన**

**– జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ**



ఆరిలోవ **(విజయభాను న్యూస్) :** బిఆర్టిఎస్ రోడ్లో వ్యర్థాలు లేకుండా చూడాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హనుమంతవాక నుండి సింహాచలం వరకు బిఆర్టిఎస్ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిఆర్టిఎస్ రోడ్లో వ్యర్థాలు అధికంగా ఉన్నాయని, అలాగే కొన్ని ప్రాంతాలలో ఆక్రమణలు ఉన్నందున వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. చాలా చోట్ల చెత్త పోగులుతోపాటు ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తున్నాయని, వాటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశించారు. పలు చోట్ల రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, ఇక పై ఆక్రమణలు జరగకుండా చర్యలు చేపట్టాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బిఆర్టిఎస్ రోడ్లో పలు చోట్ల ఇసుక రేణువులు పేరుకు పోయి ఉన్నందున రోడ్ స్వీపింగ్ మిషన్ తో స్వీపింగ్ చేయించాలని ఆదేశించారు. అలాగే బిఆర్ టిఎస్ రోడ్లో ఉన్న మొక్కలను ట్రిమ్మింగ్ చేయించి వాటికి ప్రతి రోజు నీరు పోయాలని ఆదేశించారు.

# జివిఎంసిలో “జగనన్న కు చెబుదాం”కు 84 వినతులు



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జివిఎంసి ప్రధాన కార్యాలయంలో మీటింగ్ హాలు నందు “జగనన్న కు చెబుదాం” కార్యక్రమంను నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ “జగనన్న కు చెబుదాం” కార్యక్రమంలో ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో ఒకటవ జోన్ నకు 1, రెండవ జోన్ కు 14, మూడవ జోన్ కు 8, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 12, ఆరవ జోను కు 7, ఏడవ జోన్ కు 1, ఎనిమిదవ జోన్ కు 14, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 17 ఫిర్యాదులు, మొత్తం 84 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన & అక్కౌంట్స్ నకు 3, రెవెన్యూ కు 12, ప్రజారోగ్యానికి 12, టౌన్ ప్లానింగ్ కు 31, ఇంజినీరింగ్ కు 11, హార్టికల్చర్ కు 1, యుసిడికి 14 ఫిర్యాదులు అందగా, వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న “జగనన్న కు చెబుదాం” కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో..., తరువాత వారం వచ్చే “జగనన్న కు చెబుదాం” కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు వై. శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీర్ రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికాధికారి బి సురేష్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, కార్యదర్శి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక పర్యవేక్షక ఇంజినీర్లు కెవిఎన్ రవి, వినయ్ కుమార్, వేణుగోపాల రావు, కృష్ణారావు, గోవింద రావు, రామ్మోహన్ రావు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాస రావు, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బీఐ ఆదేశాలను సవాల్ చేస్తూ పిటిషన్..

పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నోటిఫికేషన్‌ను సమర్థించింది. ఇది పెద్ద నోట్ల రద్దు కాదని, చట్టబద్ధమైన చర్యని పేర్కొంది. ఇదిలా ఉండగా.. ఈ 19న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2వేల నోట్లను ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. నోట్లను మార్చుకునేందుకు సెప్టెంబర్ వరకు అవకాశం కల్పించింది. బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవడంతో పాటు ఎలాంటి పత్రాలు లేకుండా మార్చుకోవచ్చని స్పష్టం చేసింది.

# జూన్ 7న ఏపీ కేబినెట్ భేటీ..

ఆమోదం తెలిపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబు ఇంద్రుడు.. చంద్రుడు.. ఇదే అక్కడ మాట్లాడేది :కొడాలి నాని

ఏపీ, తెలంగాణ మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించాలని జగన్ కోరారు. ఢిల్లీలో ఏపీ భవన్ సహా.. షెడ్యూల్ 9, 10 ఆస్తుల విభజనపై కూడా చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను ఇప్పించాలని కోరారు. ఏపీ విద్యుత్ సంస్థల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని.. వెంటనే ఈ బకాయిలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో పర్యటనలోని అంశాలు కూడా కేబినెట్ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది.

# శాంతి భద్రతలు గవర్నర్‌దే బాధ్యత

మండిపడ్డారు. కేంద్రం పాలిత ప్రాంతం యొక్క ప్రజలను రక్షించే బాధ్యత భారత రాజ్యాంగం లెఫ్టినెంట్ గవర్నర్‌కి ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గవర్నర్ బాధ్యతలను గుర్తుచేశారు. అలాగే బాలిక హత్యపై అతిషి ఆవేదన చెందుతూ ట్వీట్ చేశారు. ‘ఢిల్లీలోని ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాజ్యాంగం లెఫ్టినెంట్ గవర్నక్‌కి ఇచ్చింది. కానీ గవర్నర్ సక్సేనా మాత్రం.. అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న పనిని ఆపడానికే తన సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఢిల్లీలోని మహిళలు సురక్షితంగా లేరు. కాబట్టి వారి భద్రతపై దృష్టి పెట్టాలని నేను గవర్నర్‌ని రెండుచేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను’ అని ఆమె ట్వీట్ చేశారు. ఇక ఈ ఘటనపై బిజెపి నేత కపిల్ మిశ్రా పోలీసులపై మండిపడ్డారు. ‘ఢిల్లీలో జరిగిన ఈ ఘటన ఎంతో బాధకు గురిచేస్తోంది. గతేడాది అత్యంత దారుణ హత్యకు గురైన శ్రద్ధావాకర్ హత్య కేసులో ఆమెకు ఇంకా న్యాయం జరగలేదు. ఇలా ఢిల్లీలో ఈ క్రూరత్వానికి మరెంతమంది శ్రద్ధాలు బలి అవుతారో తెలియదు.’ అని ఆమె ట్వీట్ చేశారు. అలాగే ఢిల్లీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులపై మండిపడ్డారు. ‘దేశ రాజధానిలో పోలీసులు లేదా చట్టానికి ఎవరూ భయపడరు’ అని ఆమె ఆరోపించారు. ఈ సందర్భంగా స్వాతిమలివాల్.. ‘నడిరోడ్డుపై దారుణంగా హత్యకు గురైన 16 ఏళ్ల బాలిక చేసిన తప్పేంటి? ఢిల్లీలో పోలీసులకు, చట్టానికి ఎరూ భయపడరు. ఈ కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకపోతే క్రూరత్వానికి హద్దులుండవు’ అని ఆమె అన్నారు. ఈ ఘటనలో బాలికను హత్య చేసిన నిందితుడిని ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో పోలీసులు అరెస్టు చేశారు.

# పోలీస్ స్పందనకు 43 ఫిర్యాదులు

వర్మ ఆదేశాలు జారీ చేశారు.స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.ఈ స్పందన కార్యక్రమంలో నగర డి.సి.పి(క్రైమ్స్) జి.నాగన్న, ఏ.డి.సి.పి(ఎడ్మిన్) ఎం.ఆర్.కే రాజు, ఏ.డి.సి.పి (ఎస్.బి) డి.గంగాధరం, లీగల్ అడ్వైజర్ పి.వి రామకృష్ణ తో కలిసి నగర పోలీసు అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గడప గడప ప్రభుత్వం

**– డిప్యూటీ సియం ముత్యాలనాయుడు**



మాడుగుల (విజయభాను న్యూస్) : మండలంలోని కే.జే పురం (సచివాలయం 1) గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీరాజ్ మంత్రి బూడి ముత్యాలనాయుడు. గ్రామంలో అర్హులైన వారికి అనివార్య కారణాల వల్ల ఆగిన సంక్షేమ పథకాలను తిరిగి అందించడానికే గడప గడపకు తనని పంపించారని గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ముత్యాల నాయుడు అన్నారు. గ్రామంలో పర్యటించిన పలువురి సమస్యలను పరిష్కరించారు. పరిసరాలు సరిగా లేకపోవడంతో వాటిని 15 రోజులలో సరిచేయమని పంచాయతీ కార్యదర్శి కి అదేశించారు.ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూర్చిన ఆర్థిక లబ్ధి వివరాలు వారికి తెలుపుతూ.. ప్రజలతో మమేకమై ఆప్యాయంగా పలకరించారు. మేనిఫెస్టోలో 99% నెరవేర్చడం కాబట్టే ధైర్యంగా గడప గడపకు వస్తున్నామని అయన తెలిపారు. ప్రభుత్వ పథకాలు అమలు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో తెలుసుకోవడానికి వచ్చామని ఆయన అన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు రాగా సంబందిత అధికారుల ద్వారా సంయుక్తంగా సమస్యలను ఆయన పరిష్కరించారు.

జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ.....

అర్హులైన 8 మందికి జగనన్న లేఅవుట్ లో 8 ఇళ్ల పట్టాలను మంత్రి లబ్ధిదారులకు అందజేశారు.

ఆర్థిక చేయూత.... దీనవస్థలో ఉన్న పలువురిని మంత్రి పరామర్శించి వారికి ఆర్థిక సహకారాన్ని అందించారు.

అన్నప్రాశన చేసిన మంత్రి....

అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పౌష్టిక ఆహారం పై ఆరా తీశారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీమంతల కార్యక్రమంలో గర్భిణీలను ఆశీర్వదించారు. తదుపరి చిన్నారులకు అన్నప్రాశన చేశారు.

ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ ఎంపిపి, వైస్ ఎంపిపి ఎంపిడిఓ మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వామి ఆలయ నిర్మాణానికి రూ.15 వేలు విరాళం అందించిన గొన్నా

## సేవలో తండ్రి బాటలో తనుయుడు



పరవాడ, విజయభాను న్యూస్ : సేవలో గాని గునంలోకాని తండ్రికి తగ్గ తనయుడిగా నడుస్తున్నారని గొన్న కళాశాల సెక్రటరీ గొన్న హేమ చందు నాయుడు అని అనడములో ఎటువంటి సందేహం వివరాలు వెళ్తే అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం మరియు ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయతీ పరిధిలో హనుమాన్ నగర్ వద్దను నిర్మాణం జరుగుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేసిన ప్రముఖ విద్యా సంస్థ గొన్నా ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ గొన్నా హేమచంద్ నాయుడు తమవంతు సాయంగా 15,000/ పదిహేను వేల రూపాయలు విరాళం అందజేశారు.. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు విరాళ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయుడు పాలెం సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య,సమ్మంగి సోమేశ్వరరావు,ఒలిశెట్టి అప్పలరాజు,సమ్మంగి అప్పారావు,ఈరుగుల లక్ష్మీప్రసాద్, కిలపర్తి అప్పలనాయుడు తది తరులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించిన గొన్న హేమ చందు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

# ఘనంగా శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వరస్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవాలు



భీమునిపట్నం : విజయ భాను న్యూస్ భీమిలీ తగ రపువలస రోడ్ లో ఉన్న శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి పంచమ వార్షిక బ్రహ్మోత్సవం ల్లో భాగంగా శ్రీ ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం కలిగొట్ల కుటుంబసభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భీమిలి, తగరపువలస పరిసర ప్రాంతాల్లో ఐశ్వర్య లక్ష్మి అమ్మవారి విగ్రహం ను తిరువీధులలో ఊరేగించి ఆలయ అర్చకులు శేషా చార్యులు, మనోజ్,విష్ణు పర్యవేక్షణలో అతి వైభ వంగా జరిగిన ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కె.ఎస్.ఎన్ మూర్తి, కె. శ్రీనివాసరావు, కె.వి భానోజీరావు, వి.తాతాజీ, అశేష భక్త జనులు, ఆలయ సభ్యులు పాల్గొన్నారు.

# 49వ రోజుకు చేరిన పవనన్న ప్రజా బాట కార్యక్రమం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : విశాఖ దక్షిణ నియోజకవర్గం లో పవనన్న ప్రజా బాట కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో ప్రతిరోజు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. రక్షణ నియోజకవర్గం జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం సోమవారం నాటికి 49వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. వాటి పరిష్కార సాధన కోసం కృషి చేస్తున్నారు. అవసరమైన వారికి ఇతోధికంగా సహాయం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ

ప్రజా సంక్షేమమే జనసేన పార్టీ ధ్యేయమని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార సాధన కోసం కోసం ప్రజల తరఫునుంచి పోరాటం చేస్తామని తెలిపారు. ఎటువంటి ప్రయోజ నాలను ఆశించకుండా ప్రజలకు మంచి చేయా లనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతిరోజు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వెల్లడిం చారు.

**పుష్పవతి అయిన అమ్మాయికి పట్టు బట్టలు అందుచేత..**

పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా 31 వ వార్డు, గొల్లల పాలెం లోని పుష్పవతి అయిన అమ్మాయి జెస్మిత కు పట్టు బట్టలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతోని, రామారావు,ప్రసాద్,వర, శ్రీదేవి, కోదండమ్మా, రాజేశ్వరి, వెంకటి, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన కార్యక్రమంనకు 4 అర్జీలు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ విఎంసి భీమిలీ జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ సూపరింటెండెంట్ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 4 అర్జీలు వచ్చాయి. వీటిలో పట్టణ ప్రణాళిక విభాగంనకు- 2,

ఇంజనీరింగ్ విభాగానికి - 2, యుసిడి విభాగం నకు-1, ప్రజారోగ్యం విభాగానికి -1 వచ్చాయని చెప్పారు.తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

# శ్రీ నాట్రా వారి శ్రీరామ మందిరం పునర్నిర్మాణంకు భూమి పూజ



భీమునిపట్నం : విజయబాను న్యూస్ : స్థానిక శ్రీ నరసింహ స్వామి గుడి వీదిలో ఉన్న శ్రీ నాట్రా వారి శ్రీరామ మందిరం పునర్నిర్మాణం చేయుటకు కీర్తిశేషులు బండారు చిట్టియ్య మాస్టర్ కుమారులు బండారు భాస్కర్ రావు మరియు వారి కుమారులు బండారు శ్యామ్ కుమార్, సుధాకర్, శ్రీధర్ వారి ధన సహాయంతో నిర్మాణం పనులు చేయుటకు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఆలయ ఎదురుగా వున్న స్థల దాత కుటుంబీకులు పులపా రంగప్రసాద రావు కుమారులు పూలపా లక్ష్మణ రావు బోర్ వెళ్ కు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూధర్మ పరిరక్షణ కమిటీ కన్వనర్ మైలపల్లి. షణ్ముఖ రావు, టీడీపీ నాయుకులు గంటా నూక రాజు, కదిరి ఎల్లాజీ, బండారు చిట్టి సుధాకర్, కార్యదర్శి కందివలస నరేంద్ర కుమార్, ఎ.సూర్యనారాయణ, ఎ చిన్నయ్యలు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే తెలుగుదేశం పార్టీ అజెండా
### - వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్



ఆనందపురం, విజయభాను : తెలుగుదేశం పార్టీ అజెండా అని దానికి తెలుగుదేశం పార్టీ మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మహిళల సాధికారతకు ప్రకటించిన పథకాలే అందుకు నిదర్శనమని వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. మహానాడు వేదికగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహాశక్తి పేరిట మహిళలకు ప్రకటించిన పథకాలు అమోఘమైనవని అన్నారు. మహాశక్తి పేరిట మహిళలకు ప్రకటించిన పథకాలు 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు ఆడబిడ్డ నిధి కింద ప్రతినెలా 15 వేల రూపాయలు అందజేయడం, అమ్మ వందనం పేరున ప్రతి బిడ్డకు ఏటా 15 వేల రూపాయలు అందజేయడం, దీపం పథకం కింద ప్రతి ఏటా ఒక్కో ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, అలాగే మహిళలకు ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణం కల్పించడం వంటి పథకాలు అమలు వంటివి పార్టీకి, పార్టీ నాయకులకు మహిళల సాధికారతపై ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇది ఒక భాగమేనని పూర్తిస్థాయి మేనిఫెస్టో ప్రకటించిన నాడు అధికార పార్టీకి ముచ్చమటలు పోయడం తధ్యమని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు.

## ఎంజీ మోటార్ ఇండియా అడ్వాన్స్ గ్లోస్టర్ బ్లాక్ స్ట్రోమ్ ను ప్రవేశపెట్టింది

విశాఖపట్నం : 99 ఏళ్ల వారసత్వం కలిగిన బ్రిటిష్ ఆటో మొబైల్ బ్రాండ్, ఎంజీ మోటార్ ఇండియా, భారతదేశపు మొట్టమొదటి అటానమస్ లెవల్ -1 ప్రీమియం యస్ యువిఎంజీ గ్లోస్టర్ యొక్క అడ్వాన్స్ బ్లాక్ స్ట్రోమ్ ఎడిషన్ ను నేడు ప్రవేశపెట్టింది. ఈ ఎక్స్‌క్లూజివ్ స్పెషల్ ఎడిషన్ సొగసైన మరియు లోతైన నలుపు రంగులో వస్తుంది, ఇది వాహనానికి స్పష్టమైన ప్రత్యేకతను జోడిస్తుంది. అడ్వాన్స్ గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ దాని డైనమిక్ సౌందర్యంతో ఆకట్టుకుంటుంది, బోల్డ్ స్పోర్ట్ ఎలిమెంట్స్ మరియు బాడీవర్క్ పై ఆకర్షణీయమైన ఎరుపు యాసలను కలిగి ఉంటుంది. ఐకానిక్ 2డబ్లాడి %డ% 4బడ్లాయు, న్యూ గ్లోస్టర్ మరియు ఇంటర్నెట్ ఇన్సైడ్ చిహ్నాలు మెటల్ బ్లాక్ మరియు మెటల్ యాష్ రంగులతో హైలైట్ చేయబడ్డాయి. ముదురు థీమ్ రూఫ్ రైల్, స్మోక్డ్ బ్లాక్ టెయిల్ లైట్, విండో సరౌండ్, ఫెండర్ మరియు ఫాగ్ గార్నిష్ ద్వారా మరింత మెరుగుపరచబడింది. దీని ఫలితంగా ఎంజీ యొక్క ఫ్లాగ్షాప్ యస్ యువికి మొత్తం కమాండింగ్ ఉనికి లభించింది. అడ్వాన్స్ గ్లోస్టర్ బ్లాక్ స్ట్ర లోపల, బ్లాక్ థీమ్ ఇంటీరియర్ స్టీరింగ్ వీల్, హెడ్ ల్యాంప్స్, కాలిపర్స్ మరియు ఫ్రంట్ మరియు రియర్ బంపర్ పై ఎరుపు యాసలతో నిండి ఉంది. ముదురు థీమ్ కలిగిన లెదర్ సీట్ అప్ హెూల్స్టరీ, ఎరుపు కుట్లతో అలం కరించబడి, మొత్తం ఇంటీరియర్కు స్పోర్టీ టచ్ను జోడబ్మ ఎంజీ మోటార్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ, 'ఎంజి గ్లోస్టర్ సౌకర్యం, లగ్జరీ మరియు ఆధునిక సాంకేతికత యొక్క కాలాతీత చిహ్నాన్ని సూచిస్తుంది.

# అండి బోయిన లక్ష్మీకు యోగాలో బంగారు పతకం



గాజువాక (విజయభాను న్యూస్) : న్యూఢిల్లీ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో సమైక్య భారతీయ ఖేల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27,28 తేదీలలో నిర్వహించిన జాతీయ క్రీడా పోటీలలో గాజువాక పెదగంట్యాడ 72వ వార్డు వుడా కాలనీ వినాయక నగర్ చెందిన న్యాయవాది ఏపీ స్టేట్ యాత కార్పొరేషన్ డైరెక్టర్ అండి బోయిన లక్ష్మీ యోగాలో పాల్గొని బంగారు పతకం సాధించారు. సమైక్య భారతీయ కేర్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు పంకజ్ గౌల్ శివ తివారి చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు కార్య క్రమంలో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టింగ్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు అండి బోయిన అప్పారావు, మరల భాస్కరరావు, వి అప్పారావు, వివిధ రాష్ట్రాల నుండి వివిధ పోటీలలో సుమారు ఎనిమిది వందల మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



**38వ వార్డు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వార్డు నుంచి పలువురు నాయకులు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. వార్డు ప్రెసిడెంట్ సన్యాసిరావు, డిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకటరత్నం, సీనియర్ నాయకులు పిల్ల అప్పారావు, వల్లి శ్రీను, సారి పిల్లి రాజు, బి.బాబి సంతోష్, పట్నాల సతీష్, చాపల రాజు, ఏ.కిషోర్, పిల్ల కోటేశ్వరరావు మొదలగు నాయకులు పాల్గొన్నారు.**

# నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరాభిషేకం



గాజువాక, విజయభాను న్యూస్ : తెలుగుదేశం పార్టీ మహానాడు సాక్షి గా మహిళలకు వరాలు జల్లు కురిపించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు మహిళ ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి దేశంలోనే మహిళా అభ్యున్నతికి పనిచేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. మహిళల ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా తగిన గుర్తింపు నిచ్చిన వ్యక్తి ఆనాడు ఎన్టీ రామారావు నేడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు.

జిల్లా పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు ఎస్.అనంతలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాస్. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు తమ్మిని విజయకుమార్, గాజువాక తెలుగు మహిళ నాయకురాలు, సమ్మిడి ఉమా, స్వర్ణపుడి రాంబాయి. పోలవరపు జ్యోతి, నమ్మి పుష్పలత, మార్థపూడి రాణి. గేదెల ప్రమీల, విశాఖ పార్లమెంటరీ టిడిపి యూత్ ప్రధాన కార్యదర్శి మొల్లి పెంట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి క్షీరాభిషేకం



గాజువాక (విజయభాను న్యూస్) : తెలుగుదేశం పార్టీ మహానాడు సాక్షి గా మహిళ లకు వరాలు జల్లు కురిపించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పశ్చిమ నియోజకవర్గం 59వ వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి లాలం లావణ్య ఆధ్వర్యంలో సోమవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మహిళా అభ్యున్నతికి పనిచేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

మహిళల ఆర్థికంగా సామాజికంగా,రాజకీయంగా తగిన గుర్తింపు నిచ్చిన వ్యక్తి ఆనాడు ఎన్టీర్ నేడు చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపొందిన విద్యార్థులకు పతకాలు అందజేత

పరవాడ, విజయభాను న్యూస్ : స్టేడియం లో జరిగినఅంతర్జాతీయఇండో నేపాల్ కరాటే ఓపెన్ చాంపియన్షిప్ పోటీలలోడ్రాగన్ లైన్స్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు పాల్గొని పలు పతకాలు సొంత చేసుకున్నారు.ఈ పోటీలలో తమ ప్రతిభ చాటుకున్న సమ్మంగిపాలెం, తిక్కవానిపాలెం, గంగునాయుడుపాలెం, వాడచీపురపల్లి,విద్యార్థులు బి.హరిక, యస్అను, కె.రాఘవేంద్రస్వామి, కణితి రాధాకృష్ణ విద్యార్థులు ప్రథమ తృతీయ ద్వితీయ స్థానాలలో గెలుపొంది బంగారం వెండి రజితం పలు పతకాలు సొంతం చేసుకున్నారు..ఈ కార్యక్రమాలు లోకోచ్‌లు గా, గ్రాండ్ మాస్టర్ ,యస్ నూకరాజు , ఒలిశెట్టి ప్రసాద్ ఎమ్ తులసిరావు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో...

ప్రజాస్వామ్యం, పౌరస్వేచ్ఛ, పౌరహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం సుద్దులు చెప్పే అమెరికాలో ప్రజల జీవించే హక్కు ప్రమాదంలో పడింది. టెక్సాస్‌లో ఇటీవల ఓ ఉన్మాది జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిదిమందిలో తెలుగు యువతి ఐశ్వర్య కూడా ఉండటం బాధాకరం.

ప్రపంచ జనాభాలో అమెరికా వాటా ఐదు శాతం. కానీ, ప్రపంచంలో ప్రైవేటు వ్యక్తుల దగ్గరుండే తుపాకుల్లో సగభాగం ఆ దేశంలోనే ఉంటాయి. ఏటా ఉన్మాదులు తుపాకులతో రెచ్చిపోతున్న ఘటనల్లో మూడో వంతు అమెరికాలోనే చోటుచేసుకుంటున్నాయి. కాల్పుల ఘటనల్లో మరణిస్తున్న వారినీ, తుపాకులతో కాల్చుకున్న వారిని కలిపి లెక్కిస్తే ఏటా 40,620 మంది ప్రాణాలు కోల్పోతున్నారని గత ఏడాది ఒక నివేదిక తెలిపింది. అంటే రోజూ సగటున 110 మంది తుపాకులకు ప్రాణాలు కోల్పోతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, షాపింగ్ మాల్స్‌లో ఎటువైపు నుంచి ఏ ఉన్మాది కాల్చుచంపుతాడో, ఏ టీనేజర్ గుళ్ల వర్షం కురిపిస్తాడో అన్న ఆందోళనలోనే జనం బిక్కుబిక్కుమని గడపాలి. ఈ ఏడాది ఇప్పటివరకూ 202 మాస్ షూటింగ్ ఘటనలు జరిగాయి. తొలి మూడు నెలల్లోనే కాల్పుల వల్ల ఏడు వేలమందికిపైగా మరణించారు. టెక్సాస్‌లోనే 41 ఘటనలు జరిగాయి. ఈ ప్రాంతంలో వలసదారులు ఎక్కువగా ఉంటారు. ఇదే ప్రాంతంలోని పాఠశాలలో గత ఏడాది టీనేజర్ జరిపిన కాల్పుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోయారు.

ఆయుధాలు నియంత్రించే చట్టం తేవాలని, ప్రమాదకర ఆయుధాలపై నిషేధం విధించాలని అమెరికా అధ్యక్షుడు తాజాగా కాంగ్రెస్‌ను కోరడం కంటితుడుపు చర్యే! ప్రపంచంలోనే అత్యంత హింసాత్మక దేశంగా అమెరికా అవతరించడానికి ప్రధాన కారణం అక్కడి పెట్టుబడిదారుల అత్యాశ, శ్వేత జాతి దురహంకార వాదం. 2016లో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, పలువురు రిపబ్లికన్ సెనెట్ అభ్యర్థులకు 50 మిలియన్ డాలర్లకుపైగా నేషనల్ రైఫిల్ అసోసియేషన్ ఖర్చు చేసింది. ప్రభుత్వాల విధానాలను, రాజకీయాలను తుపాకులే నిర్దేశిస్తుండటమే తుపాకుల సంస్కృతికి ఆజ్యం పోస్తోంది. గత ఏడాది వరుసగా వర్జీనియా, కొలరాడో, ఇల్లినాయిస్, టెక్సాస్, న్యూయార్క్, ఒక్లహామా తదితర ప్రాంతాల్లో విచ్చలవిడిగా కాల్పుల ఘటనలు జరగడంతో తుపాకుల కొనుగోలుపై పరిమితస్థాయి సంస్కరణలు తీసుకురావాలని సెనెట్‌లో ఒప్పందం కుదిరింది. మూడు దశాబ్దాల్లో తొలిసారి ఈ అంశంపై చర్చ సాగుతుండగానే, న్యూయార్క్ తుపాకుల చట్టాన్ని కొట్టేస్తూ ఆత్మరక్షణ కోసం తుపాకులు కలిగి ఉండటం ప్రాథమిక హక్కని సుప్రీంకోర్టు తీర్పుచెప్పింది.

తుపాకీ ఉండటం ఆత్మరక్షణకు తప్పనిసరని, హోదాకు, గౌరవానికి చిహ్నమని ప్రజలు భావించేలా ఇక్కడి తుపాకీ పరిశ్రమ చేయగలిగింది. అమెరికాలో పౌరుల వద్ద 39 కోట్ల తుపాకులు చలామణిలో ఉన్నాయని, ప్రతి వందమంది పౌరుల వద్ద సగటున 120 తుపాకులు ఉన్నాయని 2018లో స్విట్జర్లాండ్‌కు చెందిన పరిశోధనా సంస్థ పేర్కొంది. అమెరికాలో ఏ రాష్ట్రంలోనూ తుపాకుల అమ్మకాలు, కొనుగోళ్లకు సంబంధించిన నిర్దిష్ట వివరాలు లేవు. విచ్చలవిడిగా జరుగుతున్న కాల్పుల ఘటనలను నిరోధించడానికి పౌరుల వద్ద మరిన్ని తుపాకులు ఉండటమే పరిష్కారమని జాతీయ రైఫిల్ అసోసియేషన్ ప్రచారం చేస్తోంది. బ్రిటన్, స్వీడన్, జర్మనీ, బెల్జియం, కెనడా, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో తుపాకులపై నియంత్రణ పెట్టినా అమెరికా బుద్ధి మారడం లేదు.

మరోవైపు పేద, ధనిక అంతరాలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. శ్వేత జాతి దురహంకారం, ఇతర మతాలు, విదేశీ వలసదారులు, నల్లజాతీయులపై ద్వేషం, డబ్బు సంపాదన ఒక్కటే జీవితం అని బోధించే పెట్టుబడిదారీతత్వం... ఇవన్నీ గన్ కల్చర్‌కు దోహదపడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆ దేశంలో ఇప్పటికీ పేదరికం, సామాజిక అసమానతలు, ఆర్థిక పరిస్థితి అధ్వానంగా ఉన్న వారు, అశాంతితో ఉన్నవారు ఎందరో ఉన్నారు. నల్లజాతీయులు, మెక్సికన్లు, ఇస్తానియన్లు.. ఇలా ఎందరో అధ్వానమైన జీవితం గడుపుతున్నారు. అక్కడ చదువుల కోసం, ఉద్యోగాల కోసం వెళ్తున్న మన పౌరులు కూడా తూటాలకు బలవుతున్నారు. అమెరికన్ సమాజంలో తుపాకీ సంస్కృతిని తుదముట్టించాలి.

## స్పందన వినతులు నాణ్యమైనరీతిలో పరిష్కరించాలి

శ్రీకాకుళం : స్పందన వినతులు నాణ్యమైనరీతిలో పరిష్కరించాలి, పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశమందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఉప కలెక్టర్ జయదేవి, ప్రకత్యేక ఉప కలెక్టర్ మురళీ కృష్ణ, కలసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం శాఖలా వారీగా సమీక్షించారు కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసి పరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. నేటికీ 21 రిఓపెన్ ఉన్నాయని వాటిని వేగవంతగా నాణ్యతా ప్రమాణాలతో పరిష్కారం చూపాలన్నారు.

స్పందన దరఖాస్తు పరిష్కారంపై దరఖాస్తుదారుడు సంతృప్తి చెందాడా లేదా అనే విషయాన్నీ సంబంధిత శాఖల అధికారులు ధరఖాస్తుదారునికి ఫోన్ చేసి అడిగి తెలుసుకోవాలన్నారు. స్పందన దరఖాస్తుల పరిష్కార విధానంపై ప్రతీ వారం జిల్లా ఆడిట్ టీం ద్వారా ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# వైసిపి చారిత్రక విజయానికి నాలుగేళ్లు...

## అధినేత జగన్ కు, రథసారథులైన అభిమానులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు



*" జగనన్న పాలనకు పునాది వేసిన విజయం. భారత దేశ చరిత్రలో నిలిచిపోయే విజయం. ప్రజాస్వామ్యం సాధించిన విజయం. వైసిపి పార్టీ విజయ దుందుభి మోగించిన శుభ సమయం. వైసిపి పార్టీ చారిత్రక విజయానికి నాలుగేళ్లు పూర్తయిన శుభ సందర్భముగా వైసిపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు ప్రజాప్రతినిధులకు వైసీపీ అభిమానులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన నెడ్ క్యాప్ చైర్మన్, విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కేకే రాజు.. "*

**సీతమ్మధార (విజయభాను న్యూస్) :**ఆంధ్ర రాష్ట్ర 2019 సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీ అఖండ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొని నేటితో సరిగ్గా నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ నాలుగేళ్లలో నవ్యాంధ్రలో నవసకానికి నాంది పలుకుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30న సీఎంగా ప్రమాణస్వీకారం 98.5 % హామీలను అమలు చేయడం ద్వారా ఎన్నికల మేనిఫెస్టోకు సరికొత్త నిర్వచనం అర్వత ప్రమాణికంగా. వివక్షకు తావు లేకుండా సంక్షేమ పథకాముల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి. గ్రామ. వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల యొక్క గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించి 26 జిల్లాలను ఏర్పాటును చేసి (పరిపాలన వికేంద్రీకరణ.) సంస్కరణల ద్వారా విప్లవాత్మకమైనటువంటి మార్పులతో సుపరిపాలనలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి విశాఖ ఉత్తర నియోజకవర్గం ప్రజల తరఫున అభినందనలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించండి

### - విశాఖలో కదంతోక్కిన పాత్రికేయులు - 9 డిమాండ్లతో ఆందోళన
### - జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సంఘం సభ్యులు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సోమవారం విశాఖలో పాత్రికేయులు కదంతొక్కారు. ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల(ప్రభుత్వ గుర్తింపు పొందిన) అసోసియేషన్‌ల రాష్ట్ర కార్యవర్గాలు ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో తొలుత జిల్లా పౌరసంబంధాల శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున్‌కు వీరంతా సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, అర్బన్ అధ్యక్షుడు పి.నారాయణలు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్స్‌డేను పురస్కరించుకుని రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు తొమ్మిది డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశామన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, వెంటనే కేటాయించాలని, జీవో నెంబర్38లో మార్పులు చేసి అర్హులైన వారందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని, సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం మంజూరు చేయాలని, ప్రమాదబీమా కార్డులు పునరుద్ధరించాలని, జర్నలిస్టులపై దాడుల నియంత్రణకు అటాక్స్ కమిటీలు పునరుద్దరించాలని,కార్మిక బీమా వర్తింపజేయాలి

జర్నలిస్టు కమిటీలు ఏర్పాటు చేయాలని, అన్నీ కమిటీల్లో ఏబీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ కు ప్రాతినిద్యం కల్పించాలని,.మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని,

జర్నలిస్టుల అవార్డులు ఇవ్వాలని జర్నలిస్టుల ఆరోగ్య బీమా అమలుపై సమీక్షకు కమిటీని నియమించాలని తాము వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. ఆయా అంశాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తన పరిధిలో ఉన్న వాటిని తక్షణమే పరిష్కరించి మిగిలిన డిమాండ్లపై ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, నగర అధ్యక్ష పి నారాయణ్, ఏపీబీజేఏ విశాఖ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావులు, జి. శ్రీనివాస్,ఇతర నేతలు ఎ. సాంబశివరావు, బి. సీతారామమూర్తి, మధు,వై. రామకృష్ణ, ఎన్. రామకృష్ణ మురళీకృష్ణ, కామన్న,సుజాత మూర్తి, రమణమ్మ, చింతా ప్రాప్రభాకరరావు, శివరాం, గోడబ రాంబాబు, సత్యనారాయణ, నాయుడు, రంగధామం కృష్ణమూర్తి నాయుడు, నగేష్, పండా ప్రకాష్,ఆనంద్, కె. వి. శర్మ, రవి శంకర్,అంబటి శేషు తదితరులు పాల్గొన్నారు .

# జర్నలిస్ట్స్ డిమాండ్స్ డే నేడు..

### - రాష్ట్రంలో జర్నలిస్ట్ లకు అష్టకష్టాలు - సీనియర్ జర్నలిస్ట్ నేమాల - హేమసుందరరావు ఆవేదన



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల పరిస్థితి రోజురోజుకు దయనీయంగా మారుతోందని సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుం దరరావు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు సంవత్సరాలు దాటినా సరే ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు ఎటువంటి సహాయ సహకారాలు అందకపోగా పలు ఆంక్షలు విధిం చడం శోచనీయమన్నారు. జర్నలిస్ట్ లకు ఇచ్చే అక్రిడిటేషన్ కు అనేక నిబంధనలు పెట్టి ప్రభుత్వం ఇబ్బంది పెడుతుంద న్నారు. ప్రధానంగా స్థానిక వార పక్ష మాస పత్రికలకు వన్ ప్లస్ వన్ ఇచ్చి,స్థానిక దిన పత్రికలకు ఎప్పటిలాగే మండలాల వారీగా అక్రిడిటేషన్స్ మంజూరు చేయాలని హేమసుందర్ డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలం ఇప్పటికీ వెంటాడుతూ స్థానిక పత్రికల నిర్వహణ కష్టతరంగా మారింది. దీనికి తోడు జర్నలిస్ట్ ల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో ఫీజు రాయితీ లేదు, హెల్త్ కార్డులు లేవు. జర్నలిస్ట్ అంటే ప్రతి వారికి చులకన అయి పోయింది. కొంతమంది జర్నలిస్టుల పరిస్థితి అయితే అతి దారుణంగా ఉంది. వాళ్లు తింటున్నారో లేదో కూడా తెలియని పరిస్థితి. జర్నలిస్టులు అందరూ ఐక్యమత్యంగా ఉండి అధికారులు, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తే తప్ప పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదు. ప్రభుత్వం వార పక్ష మాస స్థానిక దినపత్రికల ఎడిటర్స్. రిపోర్టర్లను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ పథకాలు అమలు చేయాలి.

ప్రెస్ అక్రిడి టేషన్స్ జారీకి నిబంధనలను సడలించాలని హేమ సుందర్ కోరారు. అలాగే అక్రిడిటేషన్ తో నిమిత్తం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్ట్ లందరికీ మూడు సెంట్ల ఇంటి స్థలం, 50 ఏళ్ళు దాటిన పాత్రికేయులకు ఫించన్, లాయర్ల, అర్చకులు, ఫాస్టర్లకు ఇస్తున్నట్లుగా పాత్రికేయులకు కూడా నెలకు ఐదువేల రూపాయల చొప్పున గౌరవ భృతి ఇచ్చి ఇతర సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# జగనన్నకు చెబుదాం

### అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదు
### కాల పరిమితలోగా అర్జీలను పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టరు డా.ఎ. మల్లికార్జున



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం చూపరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున పేర్కొన్నారు . సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన వెబ్ సైట్ లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన ప్రతి అర్జీని 24 గంటల్లోగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపాలన్నారు. పోర్టల్లో వచ్చిన అర్జీలను గడువులోగా పరిష్కరించాలన్నారు. జగనన్నకి చెబుదాం అర్జీలు రీ ఓపెన్ కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎస్ ఎల్ ఎ పీరియడ్ అవ్వకముందే పిటిషన్ దారునితో మాట్లాడి వారికి వివరాలు తెలియజేసి పరిష్కరించాలన్నారు. ఎండోర్స్మెంట్ చేసేటప్పుడు అధికారులు దానిని నిర్ధారించి చేయాలన్నారు.

అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు . అసంపూర్తిగా లేకుండా చూడాలన్నారు. పెండింగ్ దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు తమకు అందిన దరఖాస్తులను పూర్తిగా చదివి, ఒకవేళ అది తమ శాఖకు సంబంధించింది కానట్లయితే దానిని సంబంధిత అధికారులకు పంపాలని, ఇటువంటి దరఖాస్తులను మానిటర్ చేయాలని డిఆర్వోకి సూచించారు. జీవీఎంసీకి అర్జీలు అధికంగా వస్తున్నాయని, ఇంప్రూవ్మెంట్ చేయాలని తెలిపారు. గడువు తీరినప్పటికి వివిధ శాఖలలో అర్జీలు పెండింగ్ లో ఉండడం పై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు..

అనంతరం ప్రజల దగ్గర నుండి జిల్లా కలెక్టరు డా.ఎ. మల్లికార్జున విజ్ఞప్తులు స్వీకరించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో 163 విజ్ఞప్తులు అందాయి. ఈకార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె. ఎస్. విశ్వనాధన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సహబ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు తక్షణమే అప్లోడ్ కావాలి

**ప్రత్యేక డ్రైవ్ క్రింద చేపట్టి పూర్తిచేయాలి**
**జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్**

శ్రీకాకుళం : జాతీయ ఉపాధిహామీ పథకం క్రింద జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన పనులకు సంబందించిన పెండింగ్ బిల్లులను తక్షణమే అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జిజిఎంపి, నాడు-నేడు, పంచాయతీరాజ్ పనులు, ఉపాధిహామీ తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత మూడేళ్ళుగా సాంకేతిక కారణాలతో చెల్లింపులు కాని బకాయిలతో పాటు ప్రస్తుతం చేపట్టిన పనులకు చెందిన పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు రూ.52 కోట్ల బిల్లులు అప్లోడ్ చేశారని, వాటికి చెల్లింపులు జరిగాయని, మరో రూ.15.24 కోట్ల మేర చెల్లింపులు చేయాల్సి ఉందన్నారు. ఇవేకాకుండా ఇంకా చెల్లించాల్సిన బిల్లులు ఉంటే వాటిని శనివారంలోగా అప్లోడ్ చేస్తే, వాటికి చెల్లింపులు జరుగుతాయని కలెక్టర్ కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తిగా చెల్లింపులు జరిగితే కొత్తగా నిధులు మంజూరు అవుతాయని, కావున ప్రతి అధికారి దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ విషయంలో ఎంపిడిఓలు,ఏపిఓలు సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ క్రింద చేపట్టి బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. బిల్లులు చెల్లింపులు త్వరగా చేయాలనే ఉద్దేశ్యంతో పనుల నాణ్యతలో రాజీ పడవద్దని, అలాగే ఎటువంటి ఒత్తిళ్లకు గురికావద్దని స్పష్టం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం జిల్లాలో ప్రారంభమై దాదాపు తొమ్మిది మాసాలు అయిందన్నారు. ఇప్పటివరకు 1636 పనులకు మంజూరు ఉత్తర్వులు ఇచ్చామని, వాటిలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగంకు చెందినవి ఎక్కువగా ఉండగా, మిగిలిన శాఖలకు చెందినవి ఉన్నాయన్నారు.

# భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం

**– అరకు అసెంబ్లీ కో కన్వీనర్ గా శెట్టి రాజు నియామకం**



అల్లూరి జిల్లా, అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలంలోని టోకూరు పంచాయితీ ములియగూడ జంక్షన్ లో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పాంగి రాజారావు అధ్యక్షతన అరుకు అసెంబ్లీ కో కన్వీనర్ గా శెట్టి రాజు ను నియమించడం జరిగింది. కార్యక్రమంలో కో కన్వీనర్ రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి తన వంతు శ్రయా శక్తుల కృషి చేస్తానని, మండలంలో ఉన్న నాయకులు, కార్యకర్తలు అందరూ కూడా సమిష్టి కృషితో పార్టీ గెలుపునకు విజయం వైపు పయనించాలని కార్యకర్తలు అందరికి తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు మాట్లాడుతూ కార్యవర్గ సమావేశంలో 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోధి ఘనతను వాడవాడలా గ్రామ గ్రామాల్లో చాటి చెప్పేందుకు కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలన్నీ కూడా ప్రజల్లో తీసుకెళ్తూ అందరికీ అవగాహన పరచాలని తెలియపరిచారు. కార్యక్రమంలో యువ మోర్చా ప్రధాన కార్యదర్శి సమరెడ్డి రామస్వామి, ఉపాధ్యక్షులు సిహెచ్ సింహాద్రి, గిరిజన మోర్చా అధ్యక్షులు పాంగి నాగేశ్వరరావు, మండల నాయకుడు వంతల అప్పన్న, మండల నాయకుడు సిరేగం రామకృష్ణ మండల కార్యకర్త సిరెగం రాంప్రసాద్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర రామ్మూర్తిమహిళా మోర్చా అధ్యక్షురాలు సాగర రాజేశ్వరి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి




భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జివిఎంసి అధికారులు పాలకవర్గం వైఖరి వలనే జీవీఎంసీ కార్మికులు సోమవారం ఒకరోజు టోకెన్ సమ్మె చేయవలసి వచ్చిందనీ సీఐటీయూ జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి అన్నారు. మున్సిపల్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పోరేషన్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, (క్లాప్ డ్రైవర్స్) ఎంప్లాయిస్ ,వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం భీమిలి జోనల్ కార్యాలయం వద్ద ఒకరోజు టోకెన్ సమ్మె నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి గంటస్థంబం వరకు ర్యాలి నిర్వహించి అనంతరం భీమిలి జోనల్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎన్ మాట్లాడుతూ 482 పోస్టులు వారసులకు ఇవ్వాలని, క్లాప్ డ్రైవర్లు మలేరియా వెటర్నరీ నీటి సరఫరా యు జీడి చేసే కార్మికులకు కనీసం వేతనాలు 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. భయంకరమైన కరోనాకాలంలో పారిశుద్ధ్య కార్మికులు, నీటి సరఫరా కార్మికులు, యు జెడి చెత్త తరలించే డ్రైవర్లు ప్రజల కోసం తన ప్రాణాలను తెగించి పనిచేసారనీ తెలిపారు. అంతేకాకుండా కార్మికుల పిల్లలకు ఉపాధి కల్పించకపోవడం దుర్మార్గమనీ పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే జూన్ 19వ తేదీ నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి రవ్వ నర్సింగ రావు, యూనియన్ నాయకులు రామకృష్ణ, రమణ, ఎ. అంజిబాబు, బొడ్డు రాజు, రాజేష్ ,సన్నీ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు ప్రారంభం



గాజువాక (విజయభానున్యూస్) : హైస్కూల్ మైదానంలో బొట్టా శంకర్ మెమోరియల్ బాక్సింగ్ క్లబ్ ప్రతినిధి కోటి యాదవ్ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి బాక్సింగ్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి గాజువాక అసెంబ్లీ నియోజక వర్గం కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని బోటు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగ రావు మాట్లాడుతూ ప్రతి రోజు బాక్సింగ్ క్రీడ ప్రాక్టీస్ చేయడం ద్వారా విద్యార్థులకు ఆత్మ స్థైర్యంతో పాటు శరీరానికి మంచి వ్యాయా మం జరిగి ఆరోగ్యంగా చురుకుగా ఉంటారని, చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తారని అన్నారు. బొట్టా శంకర్ బాక్సింగ్ క్లబ్ తరపున ఎంతోమంది పేద క్రీడాకారులకు ఉచితంగా అవకాశాలు కల్పించి వారికి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పిస్తున్నందుకు సంస్థ ప్రతి నిధులకు అభినందనలు తెలిపారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాట శ్రీనివాస్,గూటూరు శంకరరావు, పల్లా రమణ,నక్క మధుబాబు, ప్రసాద్, సురేష్ కుమార్, వాసు, సంతోష్ ,శివ,మధు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డు వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతులమీదుగా

# వాలంటీర్లకు సేవా మిత్రా అవార్డులు అందజేత



అక్కయ్యపాలెం, విజయభాను న్యూస్ : వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన తన మానస పుత్రిక వాలంటరీ సచివాలయం వ్యవస్థ వ్యవస్థలో ప్రభుత్వ సేవలను తన మన కుల మత ప్రాంత పార్టీలకతీతంగా ప్రభుత్వ సేవలను ప్రజలందరికీ కూడా అందుబాటులో తెచ్చిన వాలంటీర్లు అందరికీ సంవత్సరానికి ఒక రోజు ప్రోత్సాహకర పురస్కార అవార్డులను 209 సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయడం జరిగింది. వారికి సేవ సేవా మిత్రా అవార్డులను 35 వ వార్డు వైఎస్ఆర్సిపి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు చేతులమీదుగా వారికి సేవా మిత్రా అవార్డులను ప్రధానత్సవ కార్యక్రమం వారికి శాలువాతో సత్కరించి అవార్డు ను సేవా అవార్డు పత్రం అలాగే సేవా మిత్ర మెడలను కూడా వారి మెడలో వేసి వారిని గౌరవించి సత్కరించడం జరిగినది కార్పొరేటర్ చేతుల మీదుగా గౌరవ సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాల ప్రజాస్వామ్య సుదీర్ఘ చరిత్రలో ఇటువంటి వ్యవస్థను నిర్మిద్దామని అన్ని రాష్ట్రాల్లోని కూడా ముఖ్యమంత్రులు కలలు కన్నారు తప్పితే ఆ కలలను సాకారం చేసే దిశగా ఆ కలలను ఆచరణలో పెట్టే దిశగా ఏ ముఖ్యమంత్రి కూడా పనిచేయలేదని వాటన్నిటికీ భిన్నంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాపూజీ గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం వార్డు స్వరాజ్యాన్ని తీసుకొచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ది అని కార్పొరేటర్ వీల్లురి భాస్కర రావు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో దుర్గలమ్మ అమ్మవారి దేవస్థానం ధర్మకర్తలు భక్తి మంగరాజు కంటిపిల్లి వరలక్ష్మి యుసిడి సీఓ ఉమా 35వ వార్డ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# మన్యం విద్యావ్యవస్థలో పెను మార్పులకు శ్రీకారం చుట్టాలి

**– డిప్యూటీ వార్డెన్లుగా పిఈటి ..పీడీలను నియమించాలి..**

**– డిప్యూటీ వార్డెన్లపై హెచ్ఎంల ఒత్తిడి లేకుండా చేయాలి**

అరకులోయ,(విజియభాను న్యూస్) : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మన్య ప్రాంతంలోని విద్యా వ్యవస్థలో ప్రభుత్వం పలుమార్పులకు శ్రీకారం చుట్టాలని గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు, వివిధ ప్రజా సంఘాల నేతలు అధికారులకు పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా పక్షం రోజులలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానుండడంతో అల్లూరు జిల్లా అధికారులు పాడేరు మన్య ప్రాంతంలో విద్యావ్యవస్థలో ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలని వారంతా కోరుతున్నారు. ప్రధానంగా గిరిజన బాలికల, బాలుర ఆశ్రమ పాఠశాలలు లో డిప్యూటీ వార్డెన్లుగా పి ఈ టి, పీడిలను మాత్రమే నియమించాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. గిరిజన ఆశ్రమాలలో డిప్యూటీ వార్డెన్లుగా ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్లను నియమించడం వలన అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారంతా గుర్తు చేస్తున్నారు. ఎస్ జిటి, స్కూల్ అసిస్టెంట్లను డిప్యూటీ వార్డెన్లుగా నియమించడం వలన విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పలు రాజకీయ పార్టీల నేతలు అంటున్నారు. ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్లు వార్డెనగా నియామకం అయితే హాస్టల్ నిర్వహణను మాత్రమే పట్టించుకోని బోధనను పక్కన పెడతారని దీనివలన విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షలలో మార్కులు, ర్యాంకులు తక్కువగా వస్తాయని వారంతా చెబుతున్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల ఫలితాలలో అనేక ఆశ్రమ పాఠశాలలలో దారుణమైన ఉత్తీర్ణత శాతం నమోదయిందని వారు గుర్తు చేస్తున్నారు.

పి ఈటి, పీడీలకు డిప్యూటీ వార్డెన్ల బాధ్యత అప్పగిస్తే అన్ని పరీక్షలలో మంచి ఫలితాలు నమోదు అవుతాయని పాడేరు మన్య ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. పీఈటీ, పీడీలకు కేవలం ఆటలు.. క్రీడలు.. వ్యాయామం తప్ప ఇతర వ్యాపకాలు ఉండవని, హాస్టల్ నిర్వహణను సమర్థవంతంగా చేపడుతూ గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు మంచి చక్కటి మెనూ అమలు చేస్తూ వారి విద్యా అభివృద్ధికి దోహదపడతారని పాడేరు మన్య ప్రాంత గిరిజనులు అంటున్నారు. అలాగే పాడేరు మన్య ప్రాంత గిరిజన ఆశ్రమ పాఠశాలలులో పనిచేసే డిప్యూటీ వార్డెన్లపై ప్రధానోపాధ్యాయుల ఒత్తిడి లేకుండా చేస్తే గిరి విద్యార్థినీ విద్యార్థులకు మంచి మెనూ అమలు చేయడం పెద్ద కష్టం కాదని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకుంటున్నారు. కొన్ని ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు డిప్యూటీ వార్డెన్ ల నుండి బిల్లులలో భారీ కమిషన్లు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కారణం వల్లనే డిప్యూటీ వార్డెన్లు మెనూలో కొంత కోత పెడుతున్నట్లు తెలియ వచ్చింది. పాడేరు మన్య ప్రాంతంలో గిరిజన విద్యార్థినీ విద్యార్థులు చక్కగా చదువుకోవాలన్న, మంచి భోజనం చేయాలన్న నూతన విద్యా సంవత్సరంలో ప్రభుత్వం పెను మార్పులకు శ్రీకారం చుట్టాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, పలు రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు. పి ఈ టి, పీడీలను డిప్యూటీ వార్డెన్గా నియమించి, వార్డెన్లపై ప్రధానోపాధ్యాయుల ఒత్తిడిని తగ్గిస్తే మంచి ఫలితాలు వస్తాయని, అల్లూరి సీతారామరాజు జిల్లాకు గొప్ప పేరు వస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అల్లూరి జిల్లా చిరస్థాయిగా నిలిచిపోతుందని ప్రతి ఒక్కరు అంటున్నారు. మరి ప్రభుత్వం నూతన విద్యా సంవత్సరంలో విద్యా వ్యవస్థలో ఎటువంటి పెను మార్పులకు శ్రీకారం చుడుతుందో.. లేక గిరిజన విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తుందో వేచి చూడాల్సిందే వేచి చూడాల్సింది.

## ఆర్ అండ్ బి రహదారి లేనట్టేనా - రహదారి లేకపోతే ప్రయాణించేది ఎలా?

# మహా మాయజాలం రహదారికి దేవుని నాటకం





పరవాడ (విజయభాను న్యూస్) : పరవాడ మండలంలో జాజులువాని పాలెం నుండి కలపాక వెళ్లే ప్రధాన రహదారి కి ఆనుకుని పీ బోనంగి మరియు వి ఎల్ ఎన్ పురం రహదారిలో గతంలో కాలువ నిర్మాణం చేపట్టడం జరిగింది. మాజీ సర్పంచ్ ఒకరు తన భూమి వద్ద కాలువ నిర్మాణం వద్దంటూ గొడవ చేయడం జరిగినది. దీనిపై సర్పంచ్ బండారు కల్పన రాజశేఖర్ ఆర్ అండ్ బి మరియు రెవెన్యూ అధికారులకు అలాగే కలెక్టర్ కి స్పందనలో కూడా ఫిర్యాదు చేయడం జరిగింది.. దీనిపై అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి ఇక్కడ ఆర్ అండ్ బి రోడ్డు లేదని తేల్చి చెప్పారు.. ఈ రహదారి కేవలం రైతులు వాళ్ళ ఉద్దేశపూర్వకంగా ఇచ్చినదేనని గవర్నమెంట్ కు ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పడంతో స్థానికంగా గందరగోళం నెలకొన్నది.. మహా మాయాజాలం రహదారికి దేవుని నాటకం బాహుబలి గా ఉందనిస్థానికుల వాపోతున్నారు ...వెంటనే పక్కన ఉన్న రైతు రహదారిని ధ్వంసం చేసి తను సాగుభూమిగా తయారు చేసుకోవడానికి సిద్ధమవుతున్నారు.. దీంతో ఊరిలోకి వెళ్లే రహదారి లేక ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు.. ఈ పరిస్థితుల్లో ఎవరికైనా ఆరోగ్యం బాగో లేకపోతే ఆస్పత్రికి వెళ్లే రహదారి కూడా లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు వెంటనే దీనిపై అధికారులు స్పందించి సరైన నిర్ణయం తీసుకొని ప్రజలకు రాకపోకలు జరిగేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.. పూర్వం నుండి ఈ రహదారిలో ఏపీఎస్ఆర్టీసీ బస్సులు కూడా తిరిగేవని రెండుసార్లు ఈ రోడ్డున ఆర్ఎంబి వాళ్ళు వేశారని స్థానికులు చెబుతున్నారు.. ఆర్ అండ్ బి వాళ్ళు మరియు రెవెన్యూ అధికారులు తప్పిదం వల్లే ఈరోజు ఈ రోడ్డు ఆర్ఎంబిలో లేదంటున్నారని ఆరోపిస్తున్నారు ఈ రెండు గ్రామాలకు తగిన న్యాయం చేయని యెడల కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేయడానికి అయినా మేము సిద్ధంగా ఉన్నామని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

# పరవాడ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ కే.వి.మురళీకృష్ణ





పరవాడ, విజయభాను న్యూస్ : అనకాపల్లి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కాపారపు వెంకట మురళీకృష్ణ సోమవారం పరవాడ పోలీస్ స్టేషన్లో తనిఖీలు నిర్వహించారు. ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారి పరవాడ పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేయడానికి వచ్చారు. సాధారణ తనిఖీల్లో భాగంగా స్టేషన్కు వచ్చినట్లు తెలిపారు.అన్ని రికార్డులను తెప్పించుకొని పరిశీలించారు. నేరాల సంఖ్య ఎలా ఉంది అనే దానిపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల గురుంచి అడిగి తెలుసుకున్నారు.శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలు గురించి ప్రశ్నించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్యాలపై కూడా ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్కు అంతరాయం కలగాకుండా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని ప్రశ్నించారు. ఫార్మా కంపెనీలకు వెళ్లే వాహనాలకు సంబంధించి ట్రాఫిక్ ను ఏ విధంగా నియంత్రించాలి అనేదానిపై సూచనలు చేశారు.సచివాలయాల పరిధిల్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి కెవి సత్య నారాయణ, సిఐ పెదిరెడ్ల ఈశ్వర రావు, ఎస్సైలు సురేష్, మల్లేశ్వర రావు తేజేశ్వరరావు, తదితర పోలీస్ అధికారులు ఎస్పీ అడిగిన ప్రశ్నలకు దగ్గరుండి సమా ధానాలు చెప్పారు.

# ‘బదిలీల పేరుతో కాలయాపన తగదు’

శ్రీకాకుళం, విజయభాను న్యూస్ : సర్వీసు నిబంధనలు తుంగలో తొక్కి బదిలీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేయడం తగదని ఫ్యాప్టో ఛైర్మన్ మజ్జి మదన్‌మోహన్ డిమాండు చేశారు. జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ఉద్యోగో న్నతుల ప్రక్రియలో ఉపాధ్యాయులకు మేన్యు వల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండు చేశారు. గత విద్యా సంవత్సరం లోనూ ఇలాగే బదిలీలంటూ గందరగోళానికి గురి చేశారని గుర్తు చేశారు.

# సమంత 'శాకుంతలం' మూవీకి అవార్డు




స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'శాకుంతలం'. ఈ సినిమాలో సమంత సరసన మలయాళ నటుడు దేవ్ మోహన్ నటించాడు. ఈ సినిమాకి గుణశేఖర్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా ఏప్రిల్ 14న విడుదలై ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేదు. రీసెంట్ గా కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ లో ఈ సినిమా తన సత్తా చాటింది. బెస్ట్ ఫారిన్ ఫిల్మ్, బెస్ట్ ఫాంటసీ ఫిల్మ్, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్, బెస్ట్ ఇండియన్ ఫిల్మ్ విభాగాల్లో అవార్డులు గెలుచుకున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

# కొత్త.. కొత్తగా..



ఇప్పుడు టాలీ వుడ్‌లో కొత్త ట్రెండ్ నడుస్తుందా! అంటే అవుననే సమాధానం చెప్పాలి. ప్రస్తుతం మన హీరోలు వరుసగా చేస్తున్న ప్రాజెక్టులన్నీ ఆ తరహాలోనే ఉంటున్నాయి. సినిమా హిట్ పడాలంటే కొత్తదనం కావాల్సిందే.. అందుకే కొత్త జానర్‌లో కథ ఎవరు చెప్పినా గ్రీన్ సిగల్ ఇచ్చేస్తున్నారు. కొత్త హీరోలు.. కొత్త దర్శక కాంబోల కాలం పోయింది. కథ, కథనం కొత్తగా రాసుకున్న ఆయా దర్శక, రచయితలు వేగంగా ఛాన్స్‌లు కొట్టేస్తున్నారు. పెద్ద హీరోలకు కథలు చెప్పడం, ఓకే అయిపోవడం కూడా వెంటవెంటనే జరిగిపోతోంది. ఇంతకీ మన హీరోలు చేస్తున్న ఆ కొత్త జోనర్ కథలేంటో ఒకసారి చూద్దాం..బాహుబలి తరువాత ప్రభాస్ ఒప్పుకున్న ప్రాజెక్టులన్నీ భారీగానే ఉన్నాయి. ప్రముఖ దర్శక, నిర్మాతలు, పేరున్న బ్యానర్‌లో భారీ బడ్జెట్ సినిమాలు చేస్తున్నారు. అటువంటి ప్రభాస్ మారుతి దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ సినిమా కామెడీ, ఎంటర్‌ట్రైనర్, హరర్ జోనర్‌లో ఉంటుందని, ఈ జోనర్ ప్రభాస్ ఇంతవరకు చేయలేదని సమాచారం. వరుస భారీ ప్రాజెక్టుల మధ్య ప్రభాస్ ఒప్పుకున్న చిన్న ప్రాజెక్టు ఇది. కత్తులు, గొడ్డళ్లు, భారీ డైలాగులు, రక్త పాతం వంటి సినిమాల్లో ఎక్కువగా కనిపించే బాలకృష్ణ వినోదానికి పెద్ద పీట వేసే అనిల్‌రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా చేయ నున్నారు. ఆ చిత్రంలో శ్రీలీల వంటి యువ నటికి తండ్రి పాత్రలో కూడా నటిస్తున్నారు. కామెడి ప్రధాన ఇతివృత్తంగా, కూతురు సెంటి మెంట్‌తో నడిచే ఈ జోనర్ బాలకృష్ణ కెరియర్‌లోనే కొత్తగా ఉండనుంది.ప్రేమ కథలు, కామెడీ, మాస్ డైలా గులతో అభి మానులను అలరించే రవితేజ తాజాగా ట్రై చేస్తున్న కొత్త జోనర్ 'టైగర్ నాగేశ్వరరావు' చిత్రం. 70వ దశకంలో పేరుమోసిన స్టూవర్ట్‌పురం గజదొంగ జీవితకథ ఇది. ఇంతవరకు రవితేజ ఇలాంటి బయోపిక్ చిత్రాల్లో నటించలేదు. అలా చూస్తే ఇది రవితేజ కెరియర్‌లో ప్రయోగాత్మక చిత్రమే అవుతుంది. వంశీ దర్వకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ఏడాది చివర్లో విడుదలకు సిద్ధంగా ఉంది.వరుస డిజాస్టర్‌లతో నెట్టుకొస్తున్న నాగార్జున, బెజవాడ ప్రసన్న కుమార్‌తో ఓ సినిమా చేయనున్నారు. పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం ఉంటుందని టాక్. ఇందులో నాగార్జున కొత్త పాత్రలో, లుక్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఈ పాత్ర రెండు కోణాల్లో నడుస్తుందని సమాచారం. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. వచ్చే నెల నుండి షూటింగ్ ప్రారంభంకానుంది. ఇక శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ చేస్తున్న 'గేమ్ ఛేంజర్' చిత్రం పొలిటికల్ బ్యాక్‌గ్రౌండ్‌లో రానుంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ తండ్రీ, కొడుకు పాత్రల్లో కనిపించనున్నారు. తండ్రి పాత్ర రామ్ చరణ్ కెరియర్‌లో ఓ ప్రయోగాత్మక పాత్ర అని చెప్పాలి.మహేష్-రాజమౌళి కాంబోలో రాబోయే చిత్రం గురించి రోజుకో కథ వినిపిస్తోంది. ఈ చిత్రంలో మహేష్ పాత్ర పౌరాణిక తరహాలో ఉండనుందని కొన్ని రోజులు టాక్ నడిచింది. హనుమాన్ పాత్ర అని కూడా వార్తలు వచ్చాయి. అవేమీ కాదు.. టార్జన్ తరహాలో మహేష్ పాత్ర ఉండనుందని చెబుతున్నారు. అడవిలో జరిగే ఇతివృత్తంతో ఈ కథ నడుస్తుందని, మహేష్ ఇంతకుముందెన్నడు చేయని పాత్రలో కనిపించనున్నారని సమాచారం.కుటుంబ కథా చిత్రాల్లో ఎక్కువగా కనిపించే వెంకటేష్ కూడా ఈసారి కొత్త ప్రాజెక్టుతో రానున్నాడు. శైలేష్ కొలను దర్శకత్వంలో రానున్న ఈ చిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది. 'హిట్', 'హిట్-2' చిత్రాలను రూపొందించిన శైలేష్ నుండి వస్తున్న ఈ ప్రాజెక్టు వెంకటేష్ కెరియర్‌లో 75వ చిత్రంగా రానుంది. ఈ ఏడాది చివర్లో విడుదలతేదీ ప్రకటించారు.

చివరిగా పవన్ కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్‌తో సముద్రఖని చేస్తున్న చిత్రం 'బ్రో'లో పవన్ కళ్యాణ్ పాత్రపై ఇంట్రస్టింగ్ బజ్ నడుస్తోంది. ఈ సినిమాలో ఆయన దేవుడుగా, టైమ్‌గా కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవల విడుదల చేసిన టైటిల్ పోస్టర్ కూడా ఆ తరహాలోనే కనిపిస్తోంది. ఇలా మన హీరోలందరూ చేస్తున్న వరుస ప్రాజెక్టులు కొత్త జానర్‌తో ప్రేక్షకులను అలరించనున్నాయి.

# రామ్ చరణ్ సమర్పణలో నిఖిల్ ప్యాన్ ఇండియా మూవీ




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సమర్పకుడిగా నిఖిల్‌తో ఓ పాన్ ఇండియా చిత్రాన్ని ఆదివారం ప్రకటించారు. చిత్రానికి 'ది ఇండియా హౌజ్' అనే టైటిల్ ఖరారు చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సావర్కర్ 140వ జయంతి సందర్భంగా చరణ్ టైటిల్, మోషన్ వీడియోను రివీల్ చేశారు. కొత్త డైరెక్టర్ రామ్ వంశీ కృష్ణ దీనికి దర్శకత్వం వహిస్తున్నాడు. కార్తికేయ2, కాశ్మీర్ ఫైల్స్ నిర్మించిన అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థతో, వీ మెగా పిక్చర్స్ ఈ భారీ చిత్రాన్ని నిర్మించనుంది. భారత చరిత్రలో ఈ చిత్రంలో మరచిన అధ్యాయం ఆధారంగా ఈ చిత్రం ఉంటుందని మోషన్ వీడియోలో చిత్ర బృందం తెలిపింది.

# ఐఫాలో 'గంగూబాయి'కి మూడు అవార్డులు




ఏడాది క్రితం వచ్చిన గంగూబాయి కతియావాడి ఇండియన్ బాక్సాఫీస్‌పై పెను సంచలనమే చేసింది. లేడీ ఓరియెంటెడ్ సినిమాకు ఆ రేంజ్ హడావిడి మునుపెన్నడూ జరగలేదు. సంజయ్ లీలా భన్సాలీ విజన్‌కు, ఆలియాభట్ నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. వంద కోట్ల బొమ్మతో హిందీ బెల్ట్‌పై ఆలియాభట్ విజయ కేతనం ఎగురవేసింది. నెల రోజల కిందట జరిగిన 68వ ఫిలింఫేర్ అవార్డుల కార్యక్రమంలో ఏకంగా పది అవార్డులను సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. తాజాగా ఈ సినిమా ఐఫా అవార్డుల్లో మరోసారి సత్తా చాటింది. ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ అవార్డ్స్-2023 వేడుక యూఏఈ రాజధాని అబుదాబిలో ఘనంగా ప్రారంభమైంది. కాగా ఈ అవార్డు ఫంక్షన్‌లో గంగూబాయి సినిమాకు మూడు అవార్డులు వరించాయి. బెస్ట్ స్క్రీన్‌ప్లే విభాగంలో సంజరు లీలా భన్సాలీ, ఉత్కర్శిని వషిష్ఠ అవార్డును గెలుచుకున్నారు. ఇక బెస్ట్ సినిమాటోగ్రాఫర్‌గా సుదీప్ ఛటర్జీ అవార్డు అందుకున్నాడు. ప్రకాష్ కపాడియా-ఉత్కర్శిని వశిష్ట బెస్ట్ డైలాగ్ విభాగంలో అవార్డు అందుకున్నారు. ఇలా మూడు విభాగాల్లో గంగూబాయి అవార్డులు కైవసం చేసుకుంది.

# సాయి పల్లవిపై హిందీ నటుడి గుల్షన్ దేవయ్య కి క్రష్

## ఒక్కసారి తనతో నటించాలని ఆశాభావం



ఇంటర్వ్యూలో వెల్లడించాడు గుల్షన్.గతేడాది 'బదాయిదో, బ్లర్' చిత్రాల్లో నటించిన నటుడు గుల్షన్ దేవయ్య చివరగా 8 ఏఎం మెట్రోచిత్రంలో కని పించాడు. ప్రస్తుతం 'లవ్ ఎఫైర్' చిత్రంలో నటిస్తున్న తను.. సింగిల్‌గానే ఉంటు న్నాడు. ఎందుకంటే రెండేళ్ల క్రితమే భార్యతో విడిపోయాడు. అయితే రీసెంట్ ఇంటర్వ్యూలో గుల్షన్.. తనకు మలయాళ బ్యూటీ సౌత్‌లో స్టార్ హీరోయిన్‌గా

ఫిలిం ఇండస్ట్రీలోని హీరోయిన్లపై అభిమానులే కాదు హీరోలు కూడా మనసు పారేసుకుంటారు. ఇప్పుడు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కూడా తనకు సాయి పల్లవి అంటే క్రష్ అని చెప్పాడు. అయితే అది ఏ రకమైన క్రష్ అనేది కూడా రీసెంట్ కొనసాగుతున్న సాయి పల్లవిపై క్రష్ ఉందని తెలిపాడు. అంతేకాదు తన దగ్గర ఆమె నంబర్ కూడా ఉందని, కానీ తనను కాంటాక్ట్ చేయాలంటే భయమని చెప్పాడు. అయితే ఇది క్రష్ మాత్రమేనని, అంతకు మించి ఏమీ లేదని చెప్పాడు.

# సబలెంక శుభారంభం- ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్




ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్‌లో 2వ సీడ్ అర్యీ సబలెంక శుభారంభం చేసింది. తొలిరౌండ్ పోటీలో సబలంక 6-3, 6-2తేడాతో కోస్ట్ యుక్ (ఉక్రెయిన్)పై వరుససెట్లలో నెగ్గింది. ఇక అన్‌సీడెడ్ ఫెర్నాండెజ్(కెనడా) 6-3, 1-6, 6-3తో 21వ సీడ్ లినెట్టె(పోలండ్)కు షాక్ ఇవ్వగా.. అర్జెంటీనాకు చెందిన పొడొ రొస్కా 6-0, 6-2తో ఫ్రాన్స్‌కు చెందిన పొండెట్‌పై నెగ్గి రెండోరౌండ్‌లకు ప్రవేశించింది.

సిట్సిపాస్ చెమటోడ్చి.. పురుషుల సింగిల్స్‌లో 5వ సీడ్, గ్రీక్‌కు చెందిన స్టెఫానస్ సిట్సిపాస్ తొలి రౌండ్‌లో గెలిచేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. తొలిరౌండ్ పోటీలో సిట్సిపాస్ 7-5, 6-3, 4-6, 7-6(9-7)తో పోరాడి నెగ్గాడు. తొలి రెండు సెట్‌లను చేజిక్కించుకున్న సిట్సిపాస్‌కు మూడో సెట్‌లో అనూహ్యంగా పోటీ ఎదురైంది. ఆ సెట్‌ను చేజార్చుకోవడంతో నాల్గో సెట్ పోటా పోటీగా సాగింది. ఆ సెట్‌లో ఇరువురు ఒక్కో పాయింట్ సాధిస్తూ 66వద్ద నిలువగా.. టైబ్రేక్‌లో సిట్సిపాస్ 9-7పాయింట్లతో గెలిచి మ్యాచ్‌ను ముగించాడు.

# ధనుష్ నోట 'హతవిధి....' పాట



ధనుష్ పాడిన మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి 2వ పాట హతవిది మే 31న విడుదల కానుంది. యంగ్ అండ్ డైనమిక్ హీరో నవీన్ పోలిశెట్టి, స్వీటీ బ్యూటీ అనుష్క శెట్టి నటించిన కొత్త సినిమా మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి. ఈ చిత్రంలోని ఓ పాట పాడేందుకు నానా హంగామా చేశాడు నవీన్ పోలిశెట్టి. ఈ మధ్య హీరోలే తమ చిత్రాల్లో పాటలు పాడుకుంటున్నారనీ తనూ పాడుకుంటానని చెబుతూ.. అటు నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్, లిరిసిస్ట్ ల వద్ద ఓ రేంజ్ లో బిల్డప్ ఇచ్చాడు. సరే అని మైక్ ఇచ్చారు. తీరా అతన పాడుతేంటే ప్యాన్ ఇండియన్ స్టార్ హీరో ధనుష్ వాయిస్ వినిపిస్తోంది. మరి ఇదెలా సాధ్యం అంటే.. సింపుల్.. ఈ మూవీ కోసం నిజంగానే ధనుష్ పాట పాడాడు.

అనౌన్స్‌మెంట్ వీడియోలో, నవీన్ తన దర్శకుడిని మరియు నిర్మాతను తాను పాట పాడతాను అని ఒప్పించే ప్రయత్నం చూశాం. కానీ వారు అతని తమాషా ప్రయత్నాలను తిరస్కరించారు. ఈ పాటకోసం ధనుష్‌ను దాని కోసం తీసుకు వచ్చారు."హతవిధీ ఏందిదీ.. ఊహలో లేనిదీ.. బుల్లిచీమ బతుకుపై బుల్డోజరైనదీ.." అంటూ సాగే ఈ పాట.. ఆకట్టుకునేలా ఉంది. మే 31న ఫుల్ సాంగ్ రిలీజ్ చేయబోతున్నారు. అదే రోజు ధనుష్ పాడుతున్న లిరికల్ వీడియో కూడా వస్తుంది.

ఇక ఈ చిత్రంలో నవీన్ పొలిశెట్టి స్టాండప్ కమెడియన్‌గా, అనుష్క చెఫ్‌గా చూపించారు. ఇక తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, మళయాల భాషల్లో విడుదల కాబోతుంది.

# జూన్ 9న 'యూనివర్శిటీ'



'10వ తరగతిలో పేపరు లీకేజీలు, గ్రూపు 1-2 లాంటి ఉద్యోగ పరీక్షల్లోనూ పేపరు లీకేజీలు, ఇలా అయితే విద్యార్థుల భవిష్యత్ ఏం కావాలి ? నిరుద్యోగుల జీవితాలు ఏమైపోవాలి? లంబకోణాలు నేర్పిన వాళ్ళే కుంభకోణాలు జేస్తూ ఉంటుంటే రెక్కలు తెగిన జ్ఞాన పావురాలు విలవిల కొట్టుకుంటూ ఊపిరాడక గింజు కుంటుంటే ఈ విద్యావ్యవస్థ, ఈ ఉద్యోగ వ్యవస్థ నిర్వీర్యం కావాలా? కాకూడదు. మనది నిరుద్యోగ భారతం కాదు, ఉద్యోగ భారతం కావాలి అని చాటి చెప్పే చిత్రమే 'యూనివర్సిటీ" .

# హెచ్‌ఎస్ ప్రణయ్ కు తొలి బిడబ్ల్యుఎఫ్ టైటిల్



మలేషియా మాస్టర్స్-2023 పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ చేజిక్కించుకున్నాడు. దీంతో కెరీర్‌లో తొలి బిడబ్ల్యుఎఫ్ ప్రపంచ టూర్ టైటిల్‌ను కైవసం చేసుకొని తన ఖాతాలో వేసుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో ప్రణరు 21-19, 13-21, 21-18తో చైనాకు చెందిన వెంగ్ హంగ్ యాంగ్‌పై మూడుసెట్ల హెూరాహెూరీ పోరులో నెగ్గాడు. ఇరువురు షట్లర్లు ఫైనల్లో తలపడడం ఇదే ప్రథమం కాగా.. తొలి గేమ్‌లో వెంగ్.. ప్రణయ్ కు గట్టి పోటీనిచ్చాడు. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి ప్రణయ్10-11తో వెనుకబడ్డాడు. ఈ క్రమంలో చైనా షట్లర్ రాణించడంతో ప్రణయ్ 12-15 పాయింట్లతో వెనుకబడ్డాడు. ఆ తర్వాత ప్రణయ్ తన అద్భుతమైన ఫోర్‌హ్యాండ్ షాట్లతో రాణించి 21-19తో తొలి గేమ్‌ను చేజిక్కించుకున్నాడు. ఇక రెండో గేమ్‌లో ప్రణయ్ వరుసగా పాయింట్లు చేజార్చుకోవడంతో 13-21తో ఆ గేమ్‌ను ప్రత్యర్థికి కోల్పోయాడు. దీంతో తొలి రెండు గేమ్‌లు ముగిసే సరికి ఇరువురు షట్లర్లు ఒక్కో గేమ్‌లో విజయం సాధించడంతో నిర్ణయాత్మక మూడో గేమ్ పోటా పోటీగా సాగింది. మూడో గేమ్‌లో ఇరువురు షట్లర్లు రక్షణాత్మకంగా ఆడడంతో ర్యాలీలు ఎక్కువయ్యాయి. తొలుత 5-7తో వెనుకబడ్డ ప్రణరు.. ఆ తర్వాత అర్ధభాగం ముగిసే సమయానికి 11-10తో ఒక్క పాయింట్ ఆధిక్యతలో నిలిచాడు.

# రహదారి బాటసారులకు, కార్మికులకు దాహార్తిని తీర్చడం అభినందనీయం

- మానవసేవే మాధవ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం వితరణ
- అసోసియేషన్ కు కళా హాస్పిటల్ వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి
- ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి




మురళీ నగర్ (విజయభాను న్యూస్) : ఈ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉన్నా కారణంగా రహదారిన వెళ్లే బాటసారులకు, కార్మికులకు దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ వితరణ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి పేర్కొన్నారు. గ్రేటర్ విశాఖ 50 వ వార్డు పరిధిలోని బిర్లా కూడలి ( మాధవధార మురళి నగర్ జంక్షన్ ) హైవే బస్ స్టాప్ వద్ద మానవ సేవే – మాధవ సేవ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమర్తి హాజరై ప్రారంభించరు. సంస్థ సభ్యులతో కలిసి డాక్టర్ వెంకట రమణమూర్తి రహదారిన పోయే బాటసారులకు, వాహనదారులకు వారి వద్దకే మజ్జిగ తీసుకువెళ్లి అందజేసి వారి దాహార్తిని తీర్చారు. ఈ సందర్భంగా డాక్టర్ పైడి వెంకట రమణమర్తి మాట్లాడుతూ ఈ మజ్జిగ వితరణ రహదారిన పోయిన బాటసారులకు, కార్మికులకు, పేద బలహీన వర్గాలవారికీ ఎంతగానో వేసవి దాహార్తి, కొంత ఉపశమనం పొందవచ్చునని పేర్కొన్నారు. ఇటువంటి స్వచ్ఛంద కార్యక్రమాలే కాకుండా సంస్థ స్థాపించిన ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయ మన్నారు.

ఈ కార్యక్రమంలో తనను భాగస్వామిని చేయడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ అసోసియన్ కు కళా హాస్పిటల్ తరఫున తమ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయగలనని హామీ ఇచ్చారు. అనంతరం ముఖ్య అతిథిని సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఫౌండర్, ప్రెసిడెంట్ సనపల భాను ప్రకాష్,వైస్ ప్రెసిడెంట్ ఏం.కోదండం, సెక్రెటరీ సనపల సీతారామ కృష్ణ, కోశాధికారి కె.వీ వర్మ, జాయింట్ సెక్రెటరీ పీ. సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బీ. వెంకటేశ్వరరావు, ఉప కోశాధికారి పీ. వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు కె. భవాని శంకర్, పీ. సతీష్ కుమార్, టీ.వెంకటేష్, డీ.వరప్రసాద్, హర్ష, సిహెచ్. మురళీ, ఉష, డీ.కుమార్ వంశీ, శ్రీ కార్, సనపల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.






## విజయవంతంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీలు

సుంకరి రామకృష్ణారావు, పూర్వపు ఉపకులపతి, కృష్ణ యూనివర్సిటీ



ద్వారకానగర్ (విజయభాను న్యూస్) : విజయవంతంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ పోటీలు విశాఖ పౌర గ్రంథాలయంలో సోమవారం ఉదయం ఏపీపీసీబీ, గ్రీన్ క్లైమేట్ టీంలు నిర్వహించాయని కృష్ణ యూనివర్సిటీ, పూర్వపు ఉపకులపతి సుంకరి రామకృష్ణారావు,అన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి సంబంధించి ఉదయం ఎనిమిది గంటల నుండి డ్రాయింగ్, వ్యాసరచన, ఎలక్యూషన్, క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. "సొల్యూషన్ టు ప్లాస్టిక్ పొల్యూషన్ "అనే ఇతివృత్తం మీద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం పర్యావరణ విభాగం విశ్రాంత ఆచార్యులు ఈ యు బి రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం ప్రపంచానికి ఎంత చేటుగా మారింది వివరించారు. ఒక్కసారి వాడి వదిలేసే ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ విశాఖ జిల్లా కోఆర్డినేటర్ బాబురావు మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణ దిశగా కృషి చేసేందుకు తాము కృషి చేస్తున్నామన్నారు. అంతర్జాతీయంగా పర్యావరణ పరిరక్షణ పరిస్థితిని దృష్టిలోనికి తీసుకుని ప్రతి ఒక్కరు పర్యావరణహితంగా జీవించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సెంట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ డాక్టర్ మేరీ అనుపమ మాట్లాడుతూ జీవవైవిధ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

ప్రధానంగా ఈ తరం ఎదుర్కో బోతున్న చాలా పెద్ద సమస్య వాతావరణ మార్పుల వల్ల కలిగే ప్రమా దాలు అన్నారు. అందుకే మనమంతా పర్యా వరణ పరిరక్షణ కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీపీసీబీ ఏఈ శ్రీలక్ష్మి, గ్రీన్ క్లైమేట్ టీం కార్యదర్శి జే వి రత్నం, గ్రీన్ వాలంటీర్లు వి కిరణ్మయి, , ఎంజిలిన్ భాస్కర్, ఎస్ అర్ యు, జీవీఎంసీ ప్రతినిధి మంగరాజు తదితరులు పాల్గొని మాట్లాడారు.



# జగన్ జనరంజక పాలనకు నాలుగేళ్లు పూర్తి

**- పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు - ప్రజాసంక్షేమమే పరమావధిగా ఐదో సంవత్సరంలోకి**

**- ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి**

అమరావతి (విజయభాను న్యూస్): నవ్యాంధ్ర ప్రదేశ్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జనరంజక పాలనకు ఈ నెల 29 నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయ్యాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన కొనసాగుతున్న సుపరిపాలన నేడు 2023 మే 30 మంగళవారం రోజున ఐదో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం ఈ అంశానికి సంబంధించి అనేక విషయాలు వెల్లడించారు.గడిచిన నాలుగేళ్లలో దాదాపు ఐదున్నర కోట్ల ఏపీ ప్రజలు గతంలో అంటే%--%1953 అక్టోబర్ 1%--%1956 అక్టోబర్ 31 మధ్యన (నాటి ఆంధ్ర రాష్ట్రంలో) గాని లేదా 1956 నవంబర్ 1%--%2014 జూన్ 1 మధ్యన (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో) గాని కనిపించని ప్రభుత్వ జన సంక్షేమ పథకాలను, సర్వోతోముఖ ప్రగతిని స్వయంగా చూశారని అన్నారు. పేద ప్రజలు, బలహీనవార్గాల అభివృద్ధికి పెద్ద పీఠ వేసి అన్ని వర్గాల ప్రజలు చేయీచేయి కలిపి ముందుకు సాగడానికి వైఎస్సార్సీపీ సర్కారు 2019 మే 30 నుంచీ నిజాయితీగా చేసిన ప్రయత్నాలకు ప్రజలే ప్రత్యక్ష సాక్షులని అన్నారు. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004%--%2009 మధ్య జననేత వైఎస్ రాజశేఖర రెడ్డి పాలనలో మాత్రమే రాష్ట్ర సర్కారు ఇలాంటి ప్రజాసంక్షేమానికి అవసరమైన పథకాలు రూపొందించి అమలు చేసింది. 2014%--%2019 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన సాగిన ఐదేళ్ల పాలనతో కుదేలైన ఏపీ ప్రజానీకాన్ని ఆదుకోవడానికి తాను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మరుక్షణం నుంచే జగన్ ప్రజాసేవకు అంకితమయ్యారని అన్నారు. ప్రమాణ స్వీకార వేదికపైనే వృద్ధాప్య పింఛన్లను పెంచుతూ ఫైలుపై సంతకం చేశారు. ఇలా మొదలైన పరిపాలనలో ఇప్పటికి వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు తన ఎన్నికల వాగ్దానపత్రంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేశామని ఈ నెల 23



సాయంత్రం ప్రియతమ ముఖ్యమంత్రి ట్విటర్ ద్వారా చేసిన ప్రకటన అక్షర సత్యం. మరోసారి తెలుగు ప్రజలకు సేవచేయడానికి ఏపీలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల్లో 175 గెలుచుకునే దిశగా అడుగులు వేస్తున్నామన్న జగన్ మాటలు వైఎస్సార్సీపీ ఆత్మవిశ్వాసాన్ని మాత్రమేగాక క్షేత్రస్థాయిలో పాలకపక్షానికి ప్రజల అనుకూల స్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.

**పాలకపక్షంపై ప్రజల్లో అనుకూలతే గాని అసంతృప్తి లేనే లేదు...**

సాధారణంగా ఏ రాష్ట్రంలోనైనా నాలుగు సంవత్సరాల పరిపాలన తర్వాత ఏ ప్రభుత్వమైనా ప్రజల్లో వ్యతిరేకతను, అసంతృప్తిని ఎదుర్కొంటుందని. అలాంటిది ఏపీలో 4 సంవత్సరాలుగా కొనసాగుతున్న రాష్ట్ర సర్కారు పాలనపై జనామోదం నిరంతరం వ్యక్తమౌతూనే ఉందని విజయసాయిరెడ్డి తెలిపారు.

. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాక జరిగిన పంచాయతీ, పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో, శాసనమండలికి జరిగిన అన్ని రకాల ఎన్నికల్లో జనం తమ పాలకపక్షానికి నీరాజనం పట్టారని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో జయాపజయాలపై కన్నా అన్ని వృత్తులు, రంగాల్లో ఉన్న ప్రజల ఆయురారోగ్యాలకే ప్రాధాన్యం ఇస్తూ అమలు చేస్తున్న పథకాలు విజయవంతంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. సంక్షేమ పథకాలను నగదు బదిలీ ప్రక్రియ ద్వారా అమలు చేయడం వల్ల అవినీతికి, అక్రమాలకు తావు లేకుండా పోయింది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి లక్షలాది కోట్ల రూపాయల సహాయం ఆంధ్ర ప్రజానీకానికి ఇంత సాఫీగా అందడం వైఎస్సార్సీపీ హయాంలోనే మొదటిసారని అన్నారు. ప్రతిపక్షాల అభాండాలను, అడ్డంకులను విజయవంతంగా అధిగమిస్తూ ఏపీ ప్రభుత్వం ప్రగతిపథంలో ముందుకు సాగడం దేశంలోనే అనేక రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. అనేక రాష్ట్రాల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ పథకాలను, వాటి అమలు తీరును అధ్యయనం చేయడానికి రావడం రాష్ట్రానికే గర్వకారణమని అన్నారు. నిర్ణీత కాలానికి ఎన్నికలు జరిగే ఆధునిక ప్రజాస్వామ్యంలో ఎక్కడైనా అత్యధిక పాలక పార్టీలు వచ్చే ఎన్నికల్లో విజయం గురించే ఆలోచిస్తాయని, ఇలాంటి పార్టీలకు తమ గెలుపు గురించి యావే తప్ప ప్రజల గోడు పట్టదని అన్నారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల సర్కారు, ఆర్థిక సాయం అవసరమైన అన్ని వర్గాల మేలు కోసమే పరిపాలన సాగిస్తోందని అన్నారు. కొత్త పథకాలకు రూపం ఇస్తూ, ప్రజా సేవకు మరోసారి అంకితం కావడానికి రాజకీయంగా తన కృషి కొనసాగిస్తోందని అన్నారు. నిరంతరం పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల మధ్యన తిరగడమేగాక గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థల ద్వారా గ్రామ, వార్డు వాలంటీర్లతో ఎల్లవేళలా ప్రజలకు సేవలందించడం తెలుగునాట కొత్త అధ్యాయానికి తెరతీసిందని అన్నారు. ప్రజల మేలు కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వ్యవస్థలన్నీ క్రియాశీలకంగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జగన్ చెప్పినట్టు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మొత్తం 175 స్థానాలు గెలుచుకునే దిశగా పయనించడం తెలుగునాట ప్రజలకు శుభ పరిణామమని విజయసాయిరెడ్డి అన్నారు.

### పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** జిల్లాలో జూన్ నెలలో జరగబోవు పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు గావించాలని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పదో తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై జాయింట్ కలెక్టర్ తమ ఛాంబర్ లో సంబంధిత అధికారులుతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నెల 2 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరగనున్న పదవ తరగతి అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలుకు విశాఖ జిల్లాలో మొత్తం 24 సెంటర్ల నందు 5981 మంది విద్యార్థులు హాజరు అవుతారని తెలిపారు. ఉదయం 9.30 నుంచి 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్ష జరుగు ఒక గంట ముందుగా మాత్రమే పరీక్షా కేంద్రం తెరవ పడుతుందని , అనంతరం పరీక్ష ప్రారంభమగు 10 నిమిషాలకు ముందు వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశ అనుమతి ఉంటుందని అన్నారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, డిజిటల్ పరికరాలు వంటివి అనుమతించ బడవన్నారు. ప్రతి ఒక్కరిని విధిగా తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి అనుమతించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, డి ఈ ఓ కు ఫ్లైయింగ్ స్క్వాడ్ని ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షలు జరుగు పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కాపీ సెంటర్లు మూసివేయాలని అన్నారు. మంచినీరు సదుపాయం ఏర్పాటు చేయాలని జీవియంసి అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులను, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఆర్వో శ్రీనివాసమూర్తి, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ,పోలీస్ , రెవిన్యూ , పోస్టల్, ఖజానా శాఖ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యూపీఎస్సీ సెమినార్ ను సద్వినియోగం చేసుకోండి

యువత ప్రవర్తనే తమ భవిష్యత్ ని నిర్దేశిస్తుంది

- సిటీ డీ సీ పీ -1(లా & ఓ ) వి. విద్యాసాగర్ నాయుడు




విశాఖపట్నం (విజయభాను న్యూస్): మే 30 వ తేదీన అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరగబోవు యూపీఎస్సి సెమినార్ ను యువత సద్వినియోగం చేసుకోవాలని విశాఖపట్నం సిటీ లా అండ్ ఆర్డర్ డీసీపీ - 1 వి. విద్యాసాగర్ నాయుడు పేర్కొన్నారు. ఉచిత సెమినార్ గోడపత్రికను అల్లూరి స్టడీ సర్కిల్ డైరెక్టర్ అభిమన్యుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రవర్తనే తమ భవిష్యత్ ని నిర్దేశితుందని తెలిపారు. యూపీఎస్సి పరీక్షలకు సన్నద్ధం అయ్యే యువతకు ఈ సెమినార్ సరైన మార్గనిర్దేశకం కాగలదని, పరీక్షా సరలిలో వచ్చే మార్పులను అర్థం చేసుకోవడం ఎంతో అవసరమని అందుకు ఇలాంటి సెమినార్లు దోహదం చేస్తాయన్నారు. మే 30 న ఉదయం 10 గం.కు దాబాగార్డెన్స్, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. నిర్వాహకులు మాట్లాడుతూ మరిన్ని వివరాలకు 9315014015 కు సంప్రదించాలన్నారు.



ఎం ఎస్ ఎం మి సెట్ - 2023 ఫలితాలను నేడు ఏయు రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమొహన్ ఆయన కార్యలయంలొ విడుదలచెసారు. భారతప్రభుత్వ సంస్థ అయిన మినిస్ట్రి ఆఫ్ ఎం ఎస్ ఎం మి ద్వార స్తపించబడిన ఎం ఎస్ ఎం మి టెక్నాలజిస్ సంస్థ ఏయు సహకారంతొ ఈనెల21వ తేదిన రాష్ట్రం లొ నాలుగు కేంద్రాలలొ ఈ పరిక్షను నిర్వహించడం జరిగిందని ఆయన అన్నరు.
ఈ కార్యక్రమంలో ఆచార్య సత్యనారయణ, ఎం ఎస్ ఎం మి టెక్నాలజిస్ కన్సల్టెంట్ ఎం.కాలెబు, సంస్థ మెనేజర్ జి.రాజకుమర్ తదితరులు పాల్గొన్నరు.

# రూ.50 కోట్లతో గీతం పరిశోధనా కేంద్రాలు

## వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం




సాగర్‌నగర్ **(విజయభాను న్యూస్) :** శాస్త్ర పరిశోధనలను బలోపేతం చేయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రూ.50 కోట్ల రూపాయలతో పరిశోధనా కేంద్రాలను అభివృద్ధి చేస్తోందని విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం పేర్కొన్నారు. గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నుంచి నిర్వహిస్తున్న నూతన ఆధ్యాపకుల అవగాహన తరగతులను ఆయన ముఖ్యఅతిధిగా హజరై ప్రారంభించారు. బోధనతో పాటు పరిశోధనలలోను విశ్వవిద్యాల యాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిలపడానికి ప్రణాళికాయుతంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపద్యంలో అధ్యాపకులు బోధనా పద్దతులను విద్యార్థులకు తగిన విధంగా మార్చుకోవాలని సూచించారు. అధ్యాపకులలో అంకిత భావం, నూతన అంశాలను నేర్చుకోవాలన్న తపన అవసరమని తద్వారా విద్యార్థులు ప్రయోజనం పొందగలరన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్‌మెంట్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, పారామెడికల్ కోర్సులు, వైద్య విద్యతో పాట మానవ అభివృద్ధి శాస్త్రాలను బోధిస్తున్నామని, వీటిలో 48 దేశాలకు చెందిన విదేశీ విద్యార్థులు ప్రవేశాలు పొందారని తెలిపారు. అధ్యాపకులలో పరిశోధనా కాంక్ష పెరగడం వల్ల విశ్వవిద్యాలయం ఖ్యాతి లభిస్తుందన్నారు. గీతం అకడమిక్ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జయశంకర్‌వారియర్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానంలో అంతర్జాతీయంగా జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకునేలా దాదాపు రూ.7 కోట్ల రూపాయలతో ఈ-రిసోర్సెస్ ను గీతం అధ్యాపకులకు, పరిశోధక విద్యార్థులకు అందు బాలులో ఉంచామన్నారు. కురసెర వంటి ఆన్‌లైన్ కోర్సుల ద్వారా అధ్యాపకులకు నిరంతర శిక్షణ పొందే ఏర్పాటు చేసినట్ల తెలిపారు. ఛాట్ జిపిటి ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని పేర్కొన్నారు. గీతంను హైక్లాస్ రీసెర్చి యూనివర్సిటీగా తీర్చిదిద్దడంలో అధాపకుల సహకారం అవసరమన్నారు.

కార్యక్రమానికి గీతం ఫ్యాకల్టీ డవలప్‌మెంట్ కేంద్రం డైరక్టర్ ప్రొఫెసర్ జి.వి.ఆర్ శర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.శ్రీకృష, ప్రోవైస్ ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, ప్రొఫెసర్ డి.ఎస్.రావు, ప్రొఫెసర్ మోహన్, ఫార్మశీ డీన్ ప్రొఫెసర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇల్లును సమాధులుతో పోల్చడం విడ్డూరం

- **జనసేన, టిడిపి రౌడీ మూకలను తరిమికొట్టండి**
- **ప్రజా సంక్షేమ పాలనకు అడుగడుగునా అడ్డంకులు కలిగిస్తున్న విపక్షాలు**
- **చంద్రబాబు అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా బైక్ ర్యాలీ నిర్వహించిన కె.కె రాజు**



మాధవధార / విశాఖ నార్త్ (విజయభాను న్యూస్) : పేద ప్రజలకు ప్రభుత్వం ఇచ్చే ఇళ్లు స్థలాలను సమాధులతో పొల్చి తెలుగుదేశం పార్టీ చంద్రబాబునాయుడు అహంకారపురిత వ్యాఖ్యాలకు నిదర్శనంమని కె.కె.రాజు పెర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ఇబ్బందులకు గురిచేస్తున్న జనసేన, టిడిపి రౌడీ మూకలను తరిమికొట్టాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పిలుపునిచ్చారు. పేద ప్రజలకు ఇచ్చే ఇళ్ల స్థలాలను శ్మశాన వాటికలతో పోల్చిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం కేకే రాజు ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి నేషనల్ హైవే -16 మీదుగా ఆర్ & బి జంక్షన్ వరకు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఇళ్ళు లేని ప్రతీ పేదవాడికి సొంతిల్లు కల్పించాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమం చేపట్టటమే కాకుండా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వటం జరిగిందని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతుంటే ఓర్వలేని ఈ ప్రతిపక్ష నేత చంద్రబాబు పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా అహంకారపూరిత వాఖ్యలు చేయడం చాలా దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనుక్,అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కఠారి.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు,పెద్దిశెట్టి ఉషశ్రీ, కామేశ్వరి, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ కార్పొరేటర్ జగదీశ్, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీనివాసరావు, కిరణ్ రాజు, జిల్లా వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ కె.వి బాబా, రాష్ట్ర డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, యువకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com